701715

VISALAANDHRA, VIJAYAWADA-4, Phone. 376

* * * Regd No. H- 203

PRADESH

విశాలాంధ్ర

'విశాలాంధ్ర' చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30.00
ఆరు మాసాలు	14.00	15.00
మూడు మాసాలు	7.00	7 75
ఒక మాసం	2.40	2.60

సంపుటి 14 సంచిక 91] విజయవాడ • 15-6-1964 సోమవారం [4 పేజీలు 7 న.పై.

దాస్ కమిషన్ తీర్పు ఫలితంగా శ్రీ కైరాన్‌కు త్వరలో ఉద్వాసన

స్వరణ్‌సింగ్ గానీ, భీమసేన్ సచార్ గానీ పంజాబు ముఖ్యమంత్రి అయ్యే సూచన

ఒకటి రెండు తీవ్ర ఆరోపణలు రుజువైనట్లు వార్త

న్యూఢిల్లీ, జూన్ 14

దాస్ కమిషన్ నివేదిక ఫలితంగా పంజాబు ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ రాజీనామా ఇవ్వక తప్పదని తెలుస్తూంది. ఆయన స్థానం భర్తీ చేయడానికై ఉన్నతస్థాయిలో చర్చలు ప్రారంభమయ్యాయి.

శ్రీ కైరాన్‌పై వచ్చిన ఆరోపణల్లో కనీసం ఒకటి రెండు గట్టి ఆరోపణలైనా రుజువై తీరుతాయని భావిస్తున్నారు.

కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న సర్దార్ స్వరణ్‌సింగ్, పంజాబ్ ప్రణాళికా మంత్రి శ్రీ దర్బారాసింగ్, మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ భీమసేన్ సచార్‌తోనూ సమాలోచనలు జరిపారు.

అకాలీదళం నాయకుడు మాస్టర్ తారాసింగ్ కూడా నిన్న శ్రీ నందాను కలుసుకున్నారు.

రాష్ట్ర నాయకులతో సమాలోచనలు జరిపిన అనంతరం శ్రీ నందా, ప్రధాని శ్రీ శాస్త్రిని కలుసుకొన్నారు.

కేంద్ర సుత్రమల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ కూడా ప్రధానితో కలుసుకొని మాట్లాడారు.

కైరాన్ స్థానంలో సర్దార్ స్వర్ణసింగ్‌గాని, లేదా భీమసేన్ సచార్‌గాని రాష్ట్ర ముఖ్యమంత్రి కావచ్చని పరిశీలకులు భావిస్తున్నారు.

ఆకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ కూడా యీ ఐదుగురిలో ముఖ్యమంత్రి యెవరయినా తనకు సమ్మతమేనని శ్రీ నందాకు తెలియజేసినట్లు చెప్పుకుంటున్నారు.

తమ రాష్ట్రంలోని పరిస్థితిని సమీక్షించే అందుకు, ప్రతిపక్ష ఐక్య సంఘటన నాయకుడు చారుదేవ్ దేవాలాల్ తన అనుయాయుల్ని ఈ నెల 16 వ తేదీన ఢిల్లీలో సమావేశ పరుస్తున్నారు.

చౌకడిపోల కోసం ప్రభుత్వ కార్పొరేషన్

పంజాబ్ ప్రభుత్వ నిర్ణయం

చండీగఢ్, జూన్ 14

రాష్ట్రమంతటా విరివిగా చౌక దుకాణాలను యేర్పాటుచేసేటందుకు, ప్రభుత్వ రంగంలో ఒక కార్పొరేషన్ యేర్పాటు చేయడానికి పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

వచ్చే మూడు మాసాలలో యీ కార్పొరేషన్ యేర్పాటు అవుతుంది.

ప్రారంభంలో రాష్ట్రంలోని 40-50 ముఖ్య పట్టణాలలో చౌక దుకాణాలు యేర్పాటు జేస్తాయి.

సాధారణ ప్రజ లత్యవసర వస్తువులను మాత్రమే యీ దుకాణాలలో అమ్ముతారు.

పిమ్లా, చండీగఢ్, నాంగల్ నగరాలలో ఇప్పటికే ప్రభుత్వం యిలాంటి దుకాణాల నేర్పాటుచేసి నిర్వహిస్తూవుంది. ఇది ప్రజలకు బాగా ప్రయోజనకరంగా వుంటున్నదని ప్రభుత్వం అభిప్రాయపడుతూవుంది.

ఈ విషయాలను రాష్ట్ర సివిల్ సప్లయిల మంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖదేవ్ పార్లమెంటుకు వివరించి చెప్పారు. ఆహారధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టుతుందా అని ఒక విలేకరి ఆయనను ప్రశ్నించగా, ప్రభుత్వం ప్రస్తుతం అలాగనడానికి సరిపడ్డ ఇబ్బందులు లేవని ఆయన సమాధానమిచ్చారు.

పశ్చిమ జర్మనీ రాయబారితో కశ్చేవ్ చర్చలు

మాస్కో, జూన్ 13

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నేడు పశ్చిమ జర్మనీ రాయబారి గ్రోప్పెర్‌తో గంటన్నర పైగా సంభాషణలు జరిపారు.

గ్రోప్పెర్ కోర్కెపై జరిగిన ఈ సమావేశంలో సోవియట్ విదేశాంగ కార్యాలయ వివిధ తూరుపు విభాగ అధిపతి ఇర్వింజెవ్ కూడా పాల్గొన్నాడు.

సోవియట్ జర్మనీ పరస్పర సహకార ఖండాన్ని గురించి వీరు ప్రధానంగా చర్చించారని పాశ్చాత్యవర్గాల ద్వారా తెలుస్తోంది.

పాకిస్తాన్ నుండి వచ్చిన బౌద్ధులకు పునరావాసం

సిలిగుడి, జూన్ 13

తూర్పు పాకిస్తాన్‌లోని చిట్టాగాంగ్ కొండ జిల్లాల లోని 1800 మంది బౌద్ధ శరణార్థులు సరిహద్దులుదాటి, మిజో కొండలలో ప్రవేశించగా వారిని సిలిగుడి సమీపంలో హైలకండి సబ్-డివిజన్‌లో వున్న మైనచెర్రా శిబిరంలోకి చేర్చారు. వీరికి త్వరలో పునరావాస సౌకర్యాలు కల్పిస్తామని డిప్యూటీ కమిషనర్ నవరాజన్ అన్నారు.

పాకిస్తానీయులచే పదేపదే కాశ్మీర్‌లో సీమోల్లంఘన

ఇద్దరు పాకిస్తానీయుల వధ

జమ్మూ, జూన్ 14

కాశ్మీర్ పోరాట విరమణరేఖపై వున్న దాంప్ ప్రాంతంలో ఐదేవరి వార్లో పాకిస్తాన్ బలగాలు అనేకసార్లు సీమోల్లంఘన చేశాయి

జూన్ 10 వ తేదీన కాలా అనే గ్రామం వద్దపాకిస్తానీయులు తేలికరకపువుపరతుపాలతో భారతీయగస్తీదళాలపై కాల్పులు జరిపారు. పరిస్థితి రేపుయిదలపైపునవట్టేమీరుగాలేదు.

అదేరోజు సుచేత్‌పుర్ ప్రాంతంలోనికి నుగ్గురు పాకిస్తానీయులు తొట్చుకొనివచ్చారు. భారత గస్తీ సైనికులు గిరిని ఎదుర్కొన్నారు. ఒకరణ్ణి కాల్చివేశారు. మిగతా యిద్దరూ పారిపోయారు.

జూన్ 11 వ తేదీన దాంప్ ప్రాంతంలో మరోసారి గూడా పాకిస్తానీయులు పోరాట విరమణరేఖను దాటి భారత భూభాగంలోనికి ప్రవేశించారు. ఈ సందర్భంలో గూడా ఒక పాక్ జాతీయుడు చనిపోయాడు.

లావోస్ పరిస్థితిపై చైనా హెచ్చరిక

మహాసభ జరపని పక్షంలో ఏకపక్షచర్య తీసుకొనగలమని

పెకింగ్, జూన్ 13

లావోస్‌పై 14 దేశాల జెనీవా మహాసభ అధ్యక్షతనాధీనలో జరగకపోయినట్లయితే తాను ఏకపక్షచర్య తీసుకొనగలనని చైనా నేడు హెచ్చరించింది.

పరిస్థితులు క్లిష్ట దశకు చేరుతున్నాయని, జెనీవా ఒప్పందాలను ఉల్లంఘించే చర్యలనుండి అమెరికాను నిరోధించకపోయినట్లయితే ఇండోచైనాకు యుద్ధజ్వాలలు వ్యాపించే ప్రమాదముందని పేటిత్రాత్మ విడుదల చేసిన ప్రకటనలో చైనా పేర్కొంది.

సోవియట్, బ్రిటన్ విదేశాంగమంత్రులు గ్రోమికో, బట్లర్‌లకు చైనా విదేశాంగమంత్రి చెన్ యీ ఒక సందేశం పంపుతూ మహాసభ జరిపేందుకై ఇతర దేశాలతో అత్యవసర చర్చలు జరపవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

జెనీవా మహాసభకు సోవియట్, బ్రిటన్ దేశాలు సహాధ్యక్షులు.

పాథెట్ లావో కేంద్రంపై అమెరికా బాంబుల దాడి

ఒకరి మరణం

వియన్టియాన్, జూన్ 13

మధ్య లావోస్‌లో పాథెట్ లావో కేంద్ర కార్యాలయమయిన కాంగ్‌కేసు వాతావరణం అనుమానాస్పదమయినట్లు బ్రిటిష్ పాథెట్ ప్రతినిధులు, అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం అధికారులు చేరుకోలేకపోయారు.

లావోస్‌లోని మూడు పక్షాలు త్రిపార్శ్వ సమావేశంజరపాలన్న పొఫానో సింగ్ ప్రతిపాదనను వీరు చర్చిస్తారు.

లావోస్ వ్యవహారంపై బ్రిటన్, అమెరికా, కెనడా, భారతదేశం, పోలాండ్, దక్షిణ వియత్‌నాం దేశాలు రాయబారుల స్థాయిలోనే ఒకరోజు సంభాషణలు జరిపారు.

కార్యక్రమం ప్రకారం సంభాషణలు నేటితో ముగియవలసివుంది. కాని ఇప్పుడు తెలుస్తున్న వార్తలప్రకారంవచ్చేవారంవరకు సంభాషణలు కొనసాగవచ్చు.

అమెరికా విమానాల దాడి

పాథెట్‌లావో కేంద్ర కార్యాలయమున్న కాంగ్‌కేసు ప్రాంతంపై ఆదు అమెరికా విమానాలు బాంబులతో దాడిచేసిన పరిణామం చైనా సంస్కృత ప్రతినిధివర్గంలో నభ్యుదాకేయ మరణించారని, 6 మందికి గాయాలు తగిలాయని సవరైనా వార్త సంస్థ తెలియచేసింది.

తమ ఇళ్లమీద పైనాలు సరళ పైన పెద్ద అగ్నిబాంబులు పేసి, అనేక ఇళ్ళు దగ్ధమయినట్లు కలుగచేశాయని కూడా ఆ వార్తా సంస్థ తెలిపింది.

తటస్థ ప్రధాని సౌవన్న ఫౌమాకు పాథెట్ లావో నాయకుడు సౌవనోంగ్ ఒక సందేశం పంపుతూ ఈ బాంబులదాడికి తన తీవ్ర ఆక్షేపతాన్ని తెలిపారు.

అమెరికా విమానాలు జరుపుతున్న బాంబుల దాడి అమానుషమని, ఉత్తర వియత్‌నాం విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఖండించారు.

ఢాంగ్‌కే నగరంపై బాంబులతో అమెరికా చేస్తున్న దాడి రెచ్చగొట్టే చర్యలు, చైనా ప్రభుత్వం నేడొక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది.

జెనీవా మహాసభ సహాధ్యక్షులు తమ కర్తవ్యాలను సరిచేర్చగలరనే ఆశిస్తున్నది. కాని పక్షంలో లావోస్ పరిస్థితి మరింత విషమించి నాశ్యతమయితే వారు తప్పించుకోలేరు" అని చైనా ప్రభుత్వం హెచ్చరించింది.

19వ తేదీ సహకార మంత్రుల సభ

వ్యవసాయ మార్కెటింగ్ సమస్యల గురించి చర్చించే వైనం

న్యూఢిల్లీ, జూన్ 14

ఈనెల 19 వ తేదీనుండి యిక్కడ జరుగనున్న రాష్ట్ర వ్యవసాయ మంత్రుల సమావేశంలో మార్కెటింగు సహకార సంఘాల అభివృద్ధి సమస్యల గురించి ప్రత్యేకించి చర్చించనున్నారు.

1962 - 63 సంవత్సరంలో యీ తరహా సంఘాలు 183 కోట్ల రూపాయల విలువ చేసే వ్యవసాయ పరికరాల వ్యాపారాన్ని చేశాయి. తృతీయ ప్రణాళికాంతానికి యీ మొత్తాన్ని రు. 380 కోట్లకు పెంచాలనే లక్ష్యంవుంది.

ఈ లక్ష్యం దృష్ట్యా, యింతవరకు యీ రంగంలో చెరుకు, పత్తి, కొబ్బరి వంటల విషయంలో పాటించిన అభివృద్ధి సంతృప్తికరంగానే వుందని ప్రభుత్వవర్గాలు భావిస్తున్నవి.

అండమాన్, నికోబార్ దీవులకు నెహ్రూ చితాభస్మం

కలకత్తా, జూన్ 13

జూన్ 19 వ తేదీన అండమాన్, నికోబార్ దీవుల తీరంలో బంగాళాఖాతంలో నెహ్రూ చితాభస్మాన్ని కలిపేటందుకు వీలుగా ఆయన చితా భస్మాన్ని బెంగాల్ గవర్నర్ శ్రీమతి పద్మజానాయుడు నేడు కలకత్తా తెచ్చారు

కలకత్తా నుండి ఈ భస్మాన్ని హోంశాఖ అధికారి ఒకరు అండమాన్ తీసుకు వెళతారు.

బ్రిటన్‌లో లేబరు పార్టీ అధికారానికి వస్తే ఉక్కు పరిశ్రమ జాతీయకరణ

— విల్సన్ ప్రకటన

లెస్టర్, జూన్ 13

లేబరుపార్టీ అధికారంలోకివస్తే ఉక్కు పరిశ్రమనంతటిని జాతీయం చేస్తామని బ్రిటిష్ పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు హెరాల్డు విల్సన్ నేడు ప్రకటించారు

ఇక్కడ జరిగిన ఒక బహిరంగసభలో విల్సన్ ప్రసంగిస్తూ ప్రభుత్వ యాజమాన్యాన జాతీయ పీటి పథకం ఒకటి ఏర్పాటవుతుందని, పట్టణ ప్రాంతాలలో భవన నిర్మాణాలకు చెందిన స్థలాలను కూడ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని అన్నారు.

కొన్ని కొత్త పరిశ్రమలు వ్యక్తిగత యాజమాన్యంలోనే ఉంటాయని, అయితే ప్రజాధనం ఉన్న పరిశ్రమలకు రాయల్టీ చెల్తాయని, ఆయన అన్నారు. మరికొన్నిపరిశ్రమల నిర్వహణలో ప్రభుత్వానికి, వ్యక్తులకుకూడా భాగం ఉంటుందని. మరికొన్ని పరిశ్రమలను మొత్తంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని అన్నారు.

విదేశీయుల కంట్రోలులో ఉన్న మందుల పరిశ్రమల యజమానులు బ్రిటను నేషనల్ హెల్త్ సర్వీసుకు మందులు అమ్ముతూ పెంచుతున్న ధరలనుండి సామాన్యప్రజాని రక్షించటమే లేబరుపార్టీ లక్ష్యమని విల్సన్ ప్రకటించారు.

"కాంగ్రెసులో మితవాదులు అతివాదులు లేరు"

ప్రావ్దా వ్యాసంపై శ్రీ పాటిల్ వ్యాఖ్య

బొంబాయి జూన్, 13

మారిన భారత ప్రభుత్వంలో మితవాదులు, అతివాదులు, మధ్యస్థులు అంటూ వున్నారని తాను నమ్మడం లేదని రైల్వేమంత్రి శ్రీ యస్. కె. పాటిల్ నేడిక్కడన్నారు.

జాతిమందిని, సంక్షేమాన్ని సాధించే విషయాలే ప్రధానంగా తమప్రభుత్వ విధానాలను నిర్ణయించేవిగా వుంటాయని ఆయనన్నారు.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'ప్రావ్దా' నూతన భారత ప్రభుత్వపై వ్యాఖ్యానించుతూ ప్రాసిన వ్యాసాన్ని ప్రస్తావించి శ్రీ పాటిల్ పై విధంగా అన్నారు.

ఆర్థికాభివృద్ధి, రైల్వేలాభ ఇంకా అభివృద్ధి పథకాల పాధాన్యంలోనే వున్నాయంటూ "ప్రావ్దా" పత్రిక వ్రాసింది.

సంక్షేమ సమయంలో తమ విశేషాలను ఎలా పద్ధతుగా చేసుకోవాలో భారత ప్రజలు నేర్చుకొనున్నారనీ, అత్యవసర పరిస్థితుల్లో ఒక జట్టుగా వారు పనిచేయగలరనీ శ్రీ పాటిల్ అన్నారు.

శ్రీ పాటిల్ ఇక్కడొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూకు జోహార్లర్పించడానికి ఈనేళ పాయంత్రం బొంబాయిలోని అనేక పాఠశాల, సాంస్కృతిక, విద్యాసంస్థలు ఈ పనిని ఏర్పాటు చేశాయి.

శ్రీ పాటిల్ తన ప్రసంగంలో ఆయనకు యిలా అన్నారు:

శ్రీ నెహ్రూ మన జాతీయ జీవనానికిక్కున్నాయనీ చెప్పారు.

బడుగు దేశాలతో సోషలిస్టు రాజ్యాల వాణిజ్యాభివృద్ధి

జెనీవా సభకు పత్రం సమర్పణ

జెనీవా, జూన్ 14

బడుగు దేశాలతో ఆయా ఒప్పందాలలో భాగస్వాములయ్యే వివిధ పక్షాలకు లాభదాయకంగా వుండే విధంగా ద్విపక్ష ఒప్పందాలనూ, అవసరమైతే బహుపక్ష ఒప్పందాలను కుదుర్చుకోవడానికి జెనీవా సమావేశంలో పాల్గొంటున్న సోషలిస్టు దేశాలు తమ సంసిద్ధతను తెలియజేశాయి.

తమ యీ సంసిద్ధతను 'జెనీవాసభకు చివరగా వెలువరించే ప్రకటనలో చేర్చడంగాని, లేదా వేరే తీర్మాన రూపంగా ఆమోదించడం గాని జరగాలని ఆదేశాలు సూచించాయి

సోవియట్ యూనియన్, హంగేరి, జకోస్లోవాకియా, పోలెండు దేశాలు సంయుక్తంగా నిన్న మహాసభలో యీ ప్రతిపాదన చేశాయి

ఈ రకమైన వ్యాపారం ద్వారా సోషలిస్టు దేశాలు తమకు రావలసిన మొత్తాలను యితర దేశాలకు చెల్లించే పద్ధతికి గూడా సిద్ధంగా వున్నట్లు యీ దేశాల ప్రతినిధులు పెల్లడించారు.

1963-1980 సంవత్సరాల మధ్యలో యితర దేశాలతో తమ వర్తకం 1625 మిలియన్ల డాలర్ల నుండి 11,000 మిలియన్ డాలర్లకు పెరుగుతుందని సోవియట్ ప్రతినిధులు సభలో వెల్లడించారు.

తమ దేశం ప్రస్తుతానికి ఈ బడుగు దేశాల నుండి కోకో, కాఫీ, ఇతర కైలాల వంటి పదార్థాలే దిగుమతి చేసుకొంటున్నది. మన్నుందు ఈదేశాలనుండి వత్తి, జనపనార ఉన్ని, తేయాకు, అరటిపండ్లు, పైన్ ఆపిల్, మసాలాదినుసులు, గని పరిశ్రమ వస్తువులు రసాయనిక వస్తువులు, పూర్తి తయారయిన పరుకులు, సగం తయారయిన పరుకులను దిగుమతి చేసుకోవడానికి సిద్ధంగా వుందని చెప్పారు.

జకోస్లోవేకియా యీ దేశాలతో జరిపే వర్తకం 1970 నాటికి రెట్టింపు అవుతుంది. అంటే 900 మిలియన్ డాలర్లకు చేరుతుంది. హంగేరీ తన వర్తకాన్ని 180 మిలియన్ల డాలర్ల నుండి 310 మిలియన్ డాలర్లకు హెచ్చించడానికి సిద్ధంగావుంది. పోలెండ్ 1970 సంవత్సరం నాటికి 800 మిలియన్ డాలర్ల వర్తకం చేయతలపెట్టింది.

శరణార్థులపై పోలీసుల లాఠీచార్జి

మధ్యప్రదేశ్‌లో

జగదల్‌పూర్, జూన్ 14

తూర్పుపాకిస్తాన్‌లోవున్న దాన్నిప్రాంతంలోని ఒక రైల్వేశిబిరంలో పనిచేస్తున్న పాకిస్తాన్ శరణార్థులపై గుడువారంనాడు పోలీసులు లాఠీచార్జి, బాష్పప్రయోగం జరిపినట్లు నిన్నఇక్కడ వార్తలందాయి.

ప్రాణెష్టప్రాంతంలో పనిచేస్తున్నశరణార్థులు కొండరిని పోలీసులు అరెస్టుచేయడానికి వెళ్ళగా వారు మూకగా తమపై తిరగబడి రాళ్లదాడి చేసారని పోలీసుల కథనం. పోలీసులు జరిపిన లాఠీచార్జీ వలితంగా 9 మంది వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. మరో 14 మందిని అరెస్టు చేశారు తిలా మేజిస్ట్రేట్ అడిషనల్ మేజిస్ట్రేటుగూడా యీ సంఘటన జరిగిన చోటికి బయలుదేరి వెళ్ళారు.

శ్రీ మెహతావర్గంపై సమాజ్‌వాదిపార్టీ విమర్శ

పాట్నా, జూన్ 14

అశోక మెహతా అనుచరులు కాంగ్రెస్‌తో చేతులు కలపడం ద్వారా జరిపిన విద్రోహానికి విరసనగా, ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షులుగా వారు కొనసాగడంకూడా, పార్లమెంటుకూడాన్ని కైవసం చేసుకోవడంలో, వారు రాజీనామా యివ్వవలసిందిగా సంయుక్త సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజ్‌నారాయణ్ నిన్న యిక్కడ ప్రకటించారు.

విజయవాడలో తిరిగి ఘోర అగ్ని ప్రమాదం

ఇంచిపేట, మహంతిపురం ప్రాంతంలో 200 ఇళ్లు పరశురామ ప్రీతి

విజయవాడ, జూన్ 14

విజయవాడలోని ఇంచిపేట, మహంతిపురం ప్రాంతంలో నేటి మధ్యాహ్నం ఒంటిగంటకు అగ్నిప్రమాదం జరిగి రెండు వందల యిండ్లు భస్మమయినాయి.

మంటలు పైకి లేవటంతోటే అక్కడి ప్రజల హాహాకారాలు మిన్నుముట్టాయి.

10 వ తేదీనుండి. విరవకుండా చిన్నదో, పెద్దదో ఏదోమూల నగరంలో అగ్నిప్రమాదాలు జరుగుతూనే వున్నాయి. పోలీసు బందోబస్తు పెద్దఎత్తున జరిగినాకకూడా తరచుగా మళ్ళీ ఈ ప్రమాదం జరగటంతో విజయవాడ పట్టణంలో భయాందోళనలు హెచ్చాయి

నిన్న ముఖ్యమంత్రి తనిఖీకి ఉన్న కాదనుకు రావటం, పోలీస్ కావాల పెరగటంతో నగర ప్రజలు నిన్న సాయంత్రంవుండి కొద్ద ఊపిరి పీల్చినట్లు అనిపించింది. కాని మళ్ళీ తిరిగి ఈనాళ మధ్యాహ్నం ఈ ప్రమాదం సంభవించడంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

ఒక ప్రక్క మంటలు, మరోప్రక్క గాయపులలో, పిల్లలను చంకపెట్టుకొని హృదయ విదారకంగా విలపిస్తూ పరుగులు పెడ్తున్న మహిళలు, కంగారులో తల్లిదండ్రులుగానీ, తమ పెద్దలుగానీ ప్రక్కన పైతం లేక పొగలకు ఉక్కిరిబిక్కిరయ్యే చిన్నపిల్లల దురవస్థ చూస్తుంటే కడుపు రగుక్కు పోతున్నది.

ముఖ్యంగాపాడులో మధ్యాహ్నం 12 గంటలకు ఒక యిల్లు తగులబడింది. ఇంటిలోకి జనం గుమిగూడి మంటలను ఆర్పివేసారు.

కోయంబత్తూర్, జూన్ 13

స్వర్గీయ నెహ్రూ జ్ఞాపకార్థం కోయంబత్తూరులో "నెహ్రూ విద్యాలయం" పేరుతో ఒక పాఠశాలను నెలకొల్పనున్నారు.

ఇందుకోసం ఇప్పటికి 35 వేలు సేకరించారు. జూన్ 2 నుండి పాఠశాల ప్రారంభమవుతుంది. ఇంగ్లీషు ఉంటుందని కమిటీ ప్రతినిధి ఒకరన్నారు.

30 మంది అరెస్టు

హైదరాబాద్, జూన్ 13

విజయవాడలో అగ్ని ప్రమాదాలకు కారకులన్న అనుమానంపై 30 మందిని పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు విజయవాడ నుండి తిరిగివచ్చిన తరువాత ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

విజయవాడ పరిస్థితులను స్వయంగా పరిశీలించిన మీదట తనకు అందిన సమాచారాన్ని బట్టి, అగ్నిప్రమాదాలకు ముందుగానే, అలా జరుగుతాయని హెచ్చరికలు చేసినట్లు తెలుస్తూందన్నారు. నివ్వటుకునేముందే కొన్ని యిళ్ళలోని సామానులన్ని టిన్ జాగ్రత్త పెట్టుకొన్న ఉదాహరణలు కూడా తన దృష్టికి వచ్చాయని ఆయన అన్నారు.

"విజయవాడలో జరిగిన ఈ దుర్ఘటన చాలా అప్రతిష్ఠాకరంగా ఉన్నాయి బాలాహీనస్థాయికి పోయాయి." అని ముఖ్యమంత్రి అన్నారు.

విజయవాడ పట్టణంలో కీలకమైన 34 పాంతాలలో పోలీసు గస్తీ ఏర్పాటు చేయడిందని అన్నారు.

ఐ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. నంబియార్ ప్రస్తుతం పెంపుపై కేరళలో ఉన్నారు. వీరిని వైర్‌లెస్ ద్వారా కబురుచేసి రప్పించుకున్నామన్నారు. ఆయన వేటి రాత్రికి విజయవాడ రాగలరని చెప్పాడు.

పెద్దఎత్తున పోలీసు బందోబస్తు గస్తీలు ఏర్పాటు చేయడం వలన పట్టణంలో భయభ్రాంతులు కొంతవరకు తగ్గాయన్నారు

కార్మికులు ఎక్కువగా నివసించే ప్రాంతాలోనే ఈ అగ్ని ప్రమాదాలు జరిగాయని కూడా తెలియ జేశారు.

బాండుంగ్ లక్ష్యాలు సజీవంగా ఉండాలనేదే నెహ్రూ కోర్కె

సుకర్నో కుఇందిరాగాంధీ లేఖ

న్యూఢిల్లీ, జూన్ 13

"బాండుంగ్ లక్ష్యాలు సజీవంగా వుండి, మన మధ్య పరస్పర అవగాహనల స్నేహం అభివృద్ధి కావాలనేది" వర్ధంతి నెహ్రూ కోర్కె అని ఇండోనేషియా అధ్యక్షుడు సుకర్నో పంపిన సంతాప సందేశానికి సమాధానంగా వ్రాసిన లేఖలో శ్రీమతి ఇందిరాగాంధీ పేర్కొన్నారు.

ఇందిరాగాంధి లేఖలో యిలా వుంది.

"ఇండోనేషియా స్వాతంత్ర్య పోరాటం విషయంలో, మన ఉభయ దేశాలమధ్య గల స్నేహ సంబంధాల విషయంలో నా తండ్రి పైపరిని మీ లేఖలో ప్రస్తావించినందుకు సంతోషం. బాండుంగ్ ఆశయాలు సజీవంగా వుండి, మన ఉభయదేశాల మధ్య స్నేహ సంబంధాలు దృఢపడి కలకాలం దృఢపడి ఉండాలనేఆయన ఆకాంక్ష.

ఇదియోపియా రాజ్య అధిపతి హెయిలీ సెలాసీ, జోర్డాన్ రాజు హుస్సేన్, తదితరుల సందేశాలకు కూడా శ్రీమతి ఇందిరా గాంధి సమాధానాలు పంపారు.

విజయవాడలో అరెస్టులు

విజయవాడ, జూన్ 14

శ్రీ మోటూరి హనుమంతరావు, శ్రీ ఉప్పలపాటి రామచంద్రరాజు, శ్రీ చలసాని వెంకటరత్నంగార్లను నేటి మధ్యాహ్నం పోలీసులు 151 సెక్షన్‌కింద అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.

విశాలాంధ్ర

సోవియట్ - తూర్పుజర్మనీ స్నేహ ఒడంబడిక

తూర్పు జర్మనీ ప్రభుత్వానికీ సోవియట్ ప్రభుత్వానికీ మధ్య స్నేహసహకార ఒడంబడికపై ఉభయ దేశాల ప్రధానమంత్రులు సంతకం చేశారు. ఇరవై సంవత్సరాల పరకూ అమల్లోవుండే ఈ ఒప్పందంవల్ల బూర్జుజర్మనీ ప్రస్తుత సరిహద్దులు "అనుల్లంఘనీయమైనవని" సోవియట్ ప్రభుత్వం హామీ యిచ్చింది. భౌగోళికంగా తూర్పుజర్మనీ మధ్యలోవున్న పశ్చిమబెర్లిన్ నగరం ఏవిధంగానూ పశ్చిమ జర్మనీలో భాగం కాజాలదనికూడ ఉభయ ప్రభుత్వాలు స్పష్టం చేశాయి.

తూర్పుజర్మన్ డెమోక్రటిక్ రిపబ్లిక్‌పై దాడిజరిగినట్లయితే తక్షణమే సోవియట్ యూనియన్ సహాయపడుతుందని ఈ ఒడంబడిక హామీ యిస్తోంది. ఇది, 1984 వరకు అమల్లోవుంటుందని, ఉభయులూ ఇచ్ఛాపూర్వకంగా పొడిగించుకోవచ్చునీ కూడ ఒప్పందంలో ఉదహరించబడింది.

రెండోప్రపంచ యుద్ధం ముగిసి 18 యేళ్ళకుపైగా గడచిపోయాయి. పశ్చిమ రాజ్యాలు, వాటి ప్రోత్సాహంతో పశ్చిమ జర్మనీ కూడ తూర్పుజర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ ప్రభుత్వాన్ని గుర్తించ నిరాకరించుతున్నాయి. భౌగోళికంగా తూర్పుజర్మనీ మధ్యగావున్న పశ్చిమ బెర్లిన్ నగరాన్ని కేంద్రంగా చేసుకొని పశ్చిమరాజ్యాలు తూర్పుజర్మనీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటులను రెచ్చగొట్టాలని కుట్రలు సాగించుతున్నాయి. అందుచేతనే అనేకసంవత్సరాల క్రిందట జరగవలసిన శాంతి సంధి ఇంతవరకు జరుగలేదు అంతేగాక ఈ సమస్య కారకతానికొయ్యగా తయారై యూరప్ భద్రతకు, ప్రపంచశాంతికి ప్రమాదంగా వుంటున్నది

పశ్చిమ జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్‌లో తమచెప్పుచేతల్లోవున్న ప్రభుత్వానితో యావత్తు జర్మన్‌దేశాన్ని కట్టబెట్టాలనేది ఆంగ్లో - అమెరికన్ సామ్రాజ్యవాదుల పన్నాగం. అందు కొరకునాజీహిట్లరువారసులైన జర్మన్ జాతీయ దురహంకారులను ప్రోత్సహించుటేగాక, అమెరికన్ యుద్ధోన్మాదులు జర్మన్ సైన్యాన్ని కూడా పునరుద్ధరించుతున్నారు అణు మారణాయుధాలను సైతం అందచేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి

నాజీ మూకలను ఓడించటంలో ప్రముఖపాత్ర వహించిన సోవియట్ యూనియన్ తూర్పు జర్మనీలోని ప్రజాస్వామిక రిపబ్లిక్‌కు అండగావుంది. అక్కడ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన కార్మికులు తర్ఫకులు సోషలిస్టు ఆర్థిక వ్యవస్థను నిర్మించుకుంటున్నారు.

తూర్పుజర్మనీని ఆంగ్లో-అమెరికన్ల తోడ్పాటుతో పశ్చిమజర్మనీ ప్రభుత్వం గుటకాయస్వాహా చేసేందుకు వీల్లేదనీ, రెండు ప్రభుత్వాలను గుర్తించక తప్పదనీ విదూషించేందుకేసోవియట్ ప్రభుత్వం ప్రస్తుత దీర్ఘకాల ఒప్పందాన్ని చేసుకుంది. తూర్పు - పశ్చిమజర్మన్ ప్రభుత్వాల మధ్య సంప్రదింపులద్వారా మాత్రమే ఎన్నటికైనా జర్మనీ ఐక్యత అనే సమస్య పరిష్కారం కాగలదనీ, ఈ లోగా ఉభయ ప్రభుత్వాలను గుర్తించితే శాంతిసంధి సాధ్యం కాగలదనీ తూర్పుజర్మనీ ప్రధాని ఉల్‌బ్రిక్ట్ మాస్కో ఉపన్యాసంలో తేటతెల్లం చేశారు.

పశ్చిమజర్మనీలోని యుద్ధోన్మాదులు కక్షతో కాముకూడ అణు మారణాయుధాలను సంపాదించాలని తాపత్రయ పడుతున్నారనీ, రెండు జర్మన్ ప్రభుత్వాల ఉనికిని గుర్తించినపుడే, జర్మనీతో శాంతి సంధి సాధ్యమౌతుందనీ సోవియట్ ప్రధాని కృశ్చేవ్ పశ్చిమరాజ్యాలను హెచ్చరించారు

ప్రస్తుత ఒడంబడికను ఆక్షేపించుతూ అమెరికాఅధ్యక్షుడు జాన్సన్, పశ్చిమ జర్మనీ ప్రధాని ఎర్‌హార్డ్ అనుమతి పత్రాలను పంపినట్లు వార్తలు వచ్చాయి కాని పశ్చిమ రాజ్యాలు ఎంత కాదన్నప్పటికీ నేడు గాకపోతే రేపైనా తూర్పు జర్మనీ ప్రజాస్వామిక రిపబ్లిక్‌ను గుర్తించక తప్పదు. అలస్యం చేసే కొలదీ పశ్చిమ రాజ్యాల మొండివైఖరి నగ్నంగా బయటపడుతుంది. సోషలిస్టు ఆర్థిక వ్యవస్థను నిర్మించుకుంటూ దిన దినాభివృద్ధిచెందుతున్న తూర్పు జర్మనీని నిర్లక్ష్యం చేయడం శేవలం కళ్లుమూసుకొని వాస్తవాన్ని చూడలేని రాజకీయ అంధత్వమే కాగలదు.

ఐక్యత ప్రతిపాదనలకుపోటీ పార్టీ నాయకుల నిరాకరణ

వారికీ, కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి వర్గానికీ జరిగినఉత్తరప్రత్యుత్తరాలపాఠం

కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి నుండి సస్పెండ్ చేయబడిన 32 మంది సభ్యులకు కేంద్ర కార్యదర్శి వర్గం ఈ క్రింది లేఖను వేర్వేరుగా పంపింది

లేఖ పాఠం ఇది

న్యూఢిల్లీ, జూన్ 29

ప్రియమైన కామ్రేడ్,

పార్టీలో ఐక్యత అనే సమస్య చాలాముఖ్యమైనసమస్య. పండిత్ నెహ్రూ మరణంవల్ల దేశమూ మనమంతా ఎదుర్కొన్న వలసియున్న నూతనపరిస్థితివల్ల పార్టీ ఐక్యతాసమస్య సత్వర ప్రాముఖ్యతను వహించింది.

మొత్తం దేశంలోని పరిస్థితిని గురించి మన అందరనీ సైపస్తుతికి ఆ అందనాగురించి మనం పూర్తిగా ఏకీభావం కల్గియున్నా లేక పోయినా ఒక విషయం మాత్రం వాస్తవం. అది నెహ్రూ మరణం పాలక వర్గంలో వైరుధ్యాలను తీవ్రం చేస్తుంది. నెహ్రూ విధానాలలో అభివృద్ధికరమైన విధానాలున్నంత మేరకు వాటినిసంరక్షించుకొనే సమస్య పూర్తిగాఅభివృద్ధినిరోధకమార్గంలోదేశ గతిని మార్చడానికి కాంగ్రెస్ లోపలకూడా మద్దతు దార్లను కల్గియున్న అభివృద్ధి నిరోధక మితవాద వర్గం ప్రయత్నాలను ఓడించే సమస్య. దేశాన్ని కష్టశీలురూ ఎదుర్కొంటున్నది.

అప్పుడప్పుడుకొన్నిమినహాయింపులుండటం విదారకరమైనా, శాంతి, అహింసవిధానం, మన అంతర్జాతీయ సంబంధాలలో వలసవ్యతిరేక విధానాలను ఇప్పటివరకూ భారతదేశం అవలంబించుతూ వచ్చింది. ఈ విధానాన్ని సంరక్షించుకొనే కర్తవ్యం మన పార్టీని ఎదుర్కొంటున్నది. మన విదేశాంగ విధానంపై అభివృద్ధి నిరోధక మితవాద వర్గం ఒత్తిడి చాలా ఎక్కువగా ఉంటుంది. అదేగనుక విజయం పొందితే, ప్రమాదకర పరిణామాలకు అది దారితీస్తుంది.

ఒకదిశగా ఆర్థికాభివృద్ధి జరగుతుండగా మన స్వంత స్వతంత్ర ఆర్థిక విధానాన్ని నిర్మించుకొనాలని నెహ్రూ పట్టుబట్టినప్పటికీ, ప్రజా సామాన్య సంక్షేమంవల్ల ఆయనకు మానవతా దృష్టి ఉన్నప్పటికీ. సోషలిస్టు అభివృద్ధి దోరణిని ఆయన బలపడుచుకూ ఉండినప్పటికీ గుత్త వ్యాపారులు విదేశ సామ్రాజ్య వాదుల సహాయంతో మరీ మరీ పాతుకు పోయారు, అందుచే, నెహ్రూ కాలంలో ఎలానే అంతర్జాతీయ విధానంలోతీ ప్రమాదం ఇంకా స్పష్టంగా ఉంటుంది

నెహ్రూ దనిపోయే సమయానికి కలవర పెడుతున్న సమస్యలను-కాశ్మీర్, - భారత-చైనా సరిహద్దు, మతోద్రేకాలు,మంచి జీవనం కోసం ప్రజా సామాన్యం సాగించే పోరాటం -మొదలైనవాటిని మనం తిరిగి పల్లించనవసరం లేదు.

పార్లమెంటు ప్రజాతంత్రాన్ని నెహ్రూ బలపరచేవాడనీ, దానిలో కొన్ని లోపాలున్నప్పటికీ ప్రస్తుత పరిస్థితులలో భారత ప్రజలకు అది రక్షకమనీ మనం మరచిపోలేము

భారతదేశంలో ప్రతివాడూ ఈ సమస్యలను, ఇంకా అనేక ఇతర సమస్యలను గురించి ఆలోచించుతున్నాడు. ప్రతిపార్టీ ఏ పాత్ర వహించుతుందా అని అందనా పేయడానికి ప్రయత్నించుతున్నాడు కాంగ్రెస్‌లో ఉన్నవారితో పాటు దేశంలోని ప్రజాతంత్రశక్తులు అభివృద్ధి నిరోధకులను ఓడించడానికీ, దేశాన్ని అభ్యుదయ సంఘాను ముందుకు తీసుకుపోడానికి శక్తికలియున్నారు.

అలాంటి పరిస్థితులలో మనపార్టీ సభ్యులు ప్రజాసామాన్యంకూడా పార్టీ చీలిఉన్నందుకూ, పూర్తిగారెండుగాచీలిపోయే తుదిదశలో ఉన్నందుకూ విచారపడుతున్నారు. మీకూ జాతీయ సమితికి మధ్య జరిగిన విషయమంతటికీ పోవాలని మేము భావించడంలేదు. పత్రాలలో ఆ విషయాలన్నీ స్పష్టంగావున్నాయి.

కాని ఇప్పుడు నూతనపరిస్థితులలో మనమీ విషయాన్ని పునరాలోచించాలి జాతీయ సమితితో మీపురాకీయ, నిర్మాణవిషయాలపై విభేదాలున్నాయనడంలో ఎలాంటి సందేహమూ లేదు. జాతీయ సమితిలోనిమెజారిటీసభ్యులతో మీరు విభేదించుతున్నారు, మా విధానం వల్లనే తప్పనిసరిమై మీరు ప్రత్యేకసంఘాలు పెట్టడానికీ, ప్రత్యేక మీటింగులు పెట్టడానికీ, కారణమని మీరు చెబుతున్నారు. మీపైన క్రమశిక్షణాచర్య తీసుకొన్న జాతీయసమితి తన తీర్మానంలో ఈ విషయమై నిర్ణయాన్ని ఇప్పటికే తెలియ జేసింది.

కామ్రేడ్ మీ అందరినీ సస్పెండ్ చేస్తూ చేసిన తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలని ఒక నూతనను రాసున్న జాతీయ సమితి సమావేశంలో పెద్దగల్లడానికి కార్యదర్శి వర్గ సభ్యులమైన మేము చాలా ఆతృతగా ఉన్నాం. కాని ఇలా చేయగలాలంటే మీరు నిర్మించిన పోటీ కమిటీలను రద్దుచేసి అన్ని స్థాయిలలోను పార్టీ నిర్ణయాలకు కట్టుబడి వుండడానికి మీ సంసిద్ధతను ప్రకటించడానికి అవసరమైన చర్యలను మీరు తీసుకొన వలసిందిగా మేము హృదయ పూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాం.

అత్యవసర జాతీయ ఎరిసితి అలాంటి చర్యలను మీరూ, మేమూ తీసుకొన వలసిందిగా కోరుతున్నదని మేము నమ్ముతున్నాం.

ఇది జరిగిన పక్షంలో, పార్టీమధ్యసంతతత్వరలో ఐక్య పార్టీ కాంగ్రెస్‌కు మనం కలిసి సన్నాహం చేయవచ్చు. జాతీయ సమితి సమావేశం కోసం ఎదురు చూడకుండానే ఈ విషయంలో ఇప్పుడైనా కొన్ని తక్షణ చర్యలను మనం తీసుకోవచ్చు.

లేఖల సమస్యను వేరుగా ఎరిశీలించాలనీ లేఖల గురించి చర్చించుతున్నప్పుడు డ్రైవర్ అధ్యక్షపీఠాన్ని భాళీచేయాలనీ మేము కేంద్ర కార్యనిర్వాహక వర్గాన్నీ జాతీయ ఎమిసిని పదేపదే కోరిన విషయం మీకు జ్ఞప్తిపుండే వుంటుంది.

విచ్ఛిన్నకర చర్యలు" అనబడే సమస్యను మేము ఆ విషయమై పత్రాలను తయారు చేసుకోడానికి తగిన వ్యవధి నోటీసూ వచ్చిన తర్వాత చర్చించడానికి మేం అంగీకరించాము. కాని సహేతుకమైన మా వైఖరి తిరస్కరింపబడింది. అందుచే ఆ మీటింగులో మేంపాల్గొనలేక పోయాము.

వాస్తవానికి ఇది విచిత్రంగా కన్పించినా-లేఖలు బయటపడ్డ తర్వాత "విచ్ఛిన్నకర చర్యలు" సమస్య మీకు అత్యంతప్రాముఖ్యమైపోయింది మేము 'సయ్యాట్స్కీవాదుల' మని కనిపెట్టాడు! అలాంటి పెదమార్గపు ఎత్తుగడలు పార్టీని ఐక్యపరచడానికే చేయబడినవా?

మీ యాచర్యలవల్ల పార్టీకి కల్గిన నష్టాన్ని గురించి గత నెలరోజులుగా ప్రచారం చేస్తున్న మేము, దేశంలోని పార్టీ సభ్యులలో అధికసంఖ్యాకులు మొత్తంగా, మీరవలంబించిన వైఖరిని వ్యతిరేకించుతున్నారు. పార్టీ అనుయాయులలో వాస్తవంగా మీమీ జరుగుతున్నదో తెలుసుకోనంత పూర్తిగుడ్డిగా ఉంటే తప్ప జాతీయసమితిలో ఇకా మీకున్న మెజారిటీకి, పార్టీ అనుయాయులలో మీ స్థానానికి ఎలాంటి సంబంధమూ లేదని మీరే స్వయంగా అంగీకరించుతారు. పార్టీ ఐక్యతా సమస్యను తీసుకొన్నప్పుడు, పార్టీ సభ్యులలో అధిక సంఖ్యాకుల అభిప్రాయానికీ జాతీయ సమితిలోని అధికసంఖ్యాకుల అభిప్రాయానికీ మధ్య ఉన్న అలాంటి వ్యత్యాసం చాలా ముఖ్యమైన విషయం.

ఈ విషయం మీరు సవాలు చేయవచ్చు జాతీయ సమితిలోని అధిక సంఖ్యాకులే గాక, పార్టీ సభ్యత్వంలో కూడా అధిక సంఖ్యాకులు మీ వెనుక ఉన్నట్లు మీరు వాదింపవచ్చు. జాతీయ సమితిలోని మూడవ వంతు సభ్యులను, క్రింది కమిటీలలోని ఎక్కువమంది ముఖ్య కామ్రేడ్‌లను మీరు సస్పెండ్ చేయవలసినవారడం జాబితా, అన్ని రాష్ట్రాలలో ఎన్నికైన చాలా కమిటీలను రద్దు చేసి పోటీ కమిటీలను నామినేటు చేయవలసి రావడం చూస్తే, పార్టీలో మెజారిటీ మీదేనని మీరు చెప్పుకొనే హక్కును, మీ వాదనలనూ, మా వాదనలనూ, సక్రమంగా సమావేశ పరచిన పార్టీ కాంగ్రెస్ తేల్చవలసిందిగా విధివేసుకోడం మీరు చేయవలసిన కనీస కార్యం, ఏప్రిల్ 14 న తేదీన మేము - మరో ఇరవై ఇద్దరమూ ఇచ్చిన ప్రకటనలో ఈ ఉద్దేశ్యంతోనే కొన్ని సూచనలు చేశాము.

మేము చేసిన నాల్గు సూచనలలో మూడు ఇవి గత సంవత్సరాన్నరలో "విచ్ఛిన్నకర విధ్వంసక చర్యలు" చేరిన తీసుకొన్న క్రమశిక్షణా చర్యలన్నిటినీ రద్దు చేయడం (2) వినాదాలున్న సందర్భాలలో పార్టీ సత్యత్వం గురించి కాకా అభిప్రాయపడి, (3) పార్టీ కాంగ్రెసుకు పత్రాలను తయారు చేయడానికి అంగీకృత వ్యక్తులతో ఒక ఉపసంఘాన్ని (కమిషన్) నియమించడం. ఇవన్నీ కూడా సక్రమంగా నన్నాహు చేసిన, పూర్తిగా ప్రాతినిధ్యం వహించిన పార్టీ కాంగ్రెసును సమావేశపరచడానికి సంబంధించినవి. పార్టీ అంతరంగిక సమస్యలవల్ల సహేతుకమైన, ఐక్యతా యుతమైన వైఖరిని అవలంబించే వారెవరూ ఈ సూచనలను తిరస్కరించలేరు. అయితే ధీరూ, మీ అనుచరులూ వాటిని తిరస్కరించడం ఉచితమని భావించారు.

పరిస్థితిలోని ఈ వాస్తవాలను గురించి మీరేమీ ప్రస్తావించకపోవడం విచిత్రంగా వుంది. కొన్ని చరణులపైన మాపై తెచ్చిన తీర్మానాన్ని రద్దుచేయడం చెప్పడంద్వారా మీరు మాకేదో పెద్దగా "రాయితీ కల్గించుతున్నట్లు మమ్మల్ని, యావత్తు పార్టీని మమ్మలనందిగా కోరుతున్నారు. ఎ శే గోపాలన్‌ను లోకసభలో కమ్యూనిస్టు గ్రూపు నాయకత్వంనుండి తొలగించబడ్డారని లోకసభ స్పీకరుకు తెలియచేయడం, ఐక్యత పట్ల అనుకోకనతో చేసినదేనా ?

కాబట్టి మీ ప్రతిపాదనకూ మీ చరణులకూ మా సమాధానం ఇది :

ఎ) 32 మంది జాతీయ సమితి సభ్యులమీద మీరు చేసిన సస్పెన్షన్ తీర్మానం మీరు ప్రారంభించిన మటనక్రమంలోని - మీ రాజకీయ ఎంపికలోనూ మీ నిర్మాణ పద్ధతులలోనూ ఏకీభవించని వాళ్ళమీద చర్యతీసుకునే ఘటనా క్రమంలోని - ఒక ఉదంతం మాత్రమే. ఇప్పుడు ప్రశ్న ఏమంటే: ఈ ఘటనాక్రమాన్ని వెనక్కి మళ్ళించడానికి, గత ఒకటిన్నర సంవత్సరంలో "విచ్ఛిన్నకర చర్యల" పాకులో తీసుకున్న క్రమశిక్షణాచర్యలన్నిటినీ రద్దు చేయడానికి, మీరు సిద్ధమేనా? 1962 ఏప్రిల్ నుండి ఆక్టోబరువరకు సవరణను ఉత్తేజవరచిన సమష్టికృషి భావాన్ని సంఘటిత పార్టీ అంతరంగిక చర్చనూ పునఃప్రతిష్ఠించడానికి మీరు సిద్ధమేనా?

(బి) ఆ ఘటనాక్రమాన్ని వెనక్కి మళ్ళించడానికి మీరు సిద్ధంగావుంటే, కేంద్ర మరో మీరూ, రాష్ట్రాలలో, జిల్లాలలో స్థానికంగా బాగర కమిటీలూ రద్దుపరచిన పార్టీ సభ్యుల హక్కులనూ, యెన్నుకోబడిన కమిటీల హక్కులనూ, పునరుద్ధరించడానికి మీరు సిద్ధపడితే, మీరు లేవనెత్తే "పోటీ" కమిటీల సమస్య ఉత్పన్నం కాదు, అని రద్దయి కూస్తుంటాయి.

(సి) "పోటీ కమిటీల" సమస్య ఏకపక్ష వ్యవహారంకాదని కూడా చెప్పడ అవసరం. మీ వాళ్ల సైనారిటీగా వున్నచోట - కొన్ని బలమైన రాష్ట్రాలలోని అధిక సంఖ్యాక జిల్లాలలో ఈ పరిస్థితి వుంది - సక్రమంగా యెన్నికైన కమిటీలకు పోటీగా మీవాళ్ల కమిటీలు యేర్పాటుచేసి నడిపిస్తున్నారు.

(డి) పార్టీ నిర్మాణం వల్ల పైన చెప్పినవైఖరి అవలంబిస్తే, "అన్ని స్థాయిలలోనూ పార్టీ క్రమశిక్షణకు కట్టుబడడానికి మా అంగీకారం"అనే సమస్య ఉత్పన్నంకాదు. జాతీయ సమితిలో మీకున్న మెజారిటీని మీరు సైనారిటీని అణచివేయడానికి ఉపయోగించిన అక్రమ పద్ధతి పరిణామంగానే కొన్నిపార్టీ సంస్థల నిర్ణయాలను మేము ఉల్లంఘించడం జరిగిందీ దీన్ని అనే, 1962 ఏప్రిల్ జాతీయసమితి సమావేశపు ఎద్దులో వ్యవహరించడం మొదలు పెట్టిన వెంటనే, పార్టీ సంస్థల నిర్ణయాలకు కట్టుబడ డానికి మేము వెనుకాడం, మీరు ని చ్చే దక్షదర్శన సాగిస్తున్నప్పటికీ మేము చాలా కాలం పార్టీ క్రమశిక్షణను పాటిస్తూ వచ్చినామని చెప్పడం ఇక్కడ అప్రస్తుతం కాదు.

"రాంగే లేఖల" గురించి వివారణ చేయడానికి ఒక అంగీకృత యంత్రాంగంయొక్క అవసరాన్ని గురించి 32 మంది జాతీయసమితి సభ్యుల ప్రకటనలో మేము చేసిన ప్రతిపాదనకూ పార్టీ మహాసభా సన్నాహంకూ అర్థవంతమైన ప్రత్యక్ష సంబంధంలేదు. కాని, పార్టీ ఐక్యతా సమస్యకు అది దానికంటె ముఖ్యంగాకపోయినా, కనీసం దానంత ముఖ్యం. ఎంతైనా పార్టీలో అత్యున్నత స్థానంలోవున్న ఒక కామ్రేడ్ యొక్క నిజాయితీకి విశ్వసనీయతకూ సంబంధించిన సమస్య అది. అతని దురదృష్ట వశాత్తు, మనందరి దురదృష్టవశాత్తు, అతను రానిచ్చినట్లు అనోపించ బడుతున్న ఒక లేఖ జాతీయ పత్రికాగారంలో పుంది ఆ లేఖ నిజంగా అతను రాసిందే ఐతే, అతన్ని పార్టీ అగ్రస్థానంనుండే కాక, పార్టీ సభ్యత్వంనుండే తొలగించక తప్పదు దురదృష్ట వశాత్తు ఆ కామ్రేడ్ అధ్యక్షుడుగా వున్న జాతీయ సమితి మెజారిటీ సభ్యులు, అతనిమీద విచారిండదగిన (ప్రైమాఫేసీ) కేసులేదని ముందు ప్రకటించి, ఆ తర్వాత విచారణ ప్రారంభించడం అనే అసాధారణదర్శ తీసుకున్నారు. ఈ ధోరణి మేము అంగీకరించలేము మా అభిప్రాయంలో ఆ లేఖ పత్రికాగారంలో వుండడమే అతనిమీద విచారిండదగిన కేసు వున్నట్లు సూచిస్తుందని మేము స్పష్టంచేయదలచుకున్నాము. అది పోర్టరీ అని అతనుకోడుజుపు చేసుకోవలసిన అవసరం వుంది. కాబట్టి, విచారణసంపు సభ్యులూ, విచారణ పద్ధతులూ, దాంగే, అతని అనుచరులూ ఇచ్చే అదేశాల మేరకు ఉండకూడదనీ, జాతీయ సమితిలోని అన్ని వర్గాలకూ సమ్మతంగా వుండాలనీ మేము పునరుద్ఘాటిస్తున్నాము.

ఆ లేఖలనూ, వాటికి సంబంధించిన పత్రాలనూ, వాటిమీదవ్యాఖ్యలనూ, అంతకుముందు బొంబాయి రాష్ట్రప్రభుత్వానికీ, కార్యప్రభుత్వానికీ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలనూ మేము చూసి అని నిజమైనవే అనీ పోర్టరీ లేఖలుకాదనీ అభిప్రాయపడికూడా ఈ సూచన చేసినాము

మేము జాతీయసమితినుండి బయటికి వచ్చి చేసిన తర్వాత, ఆ లేఖల గురించీ తన ఆర్థిక వ్యాపార వ్యవహారాల గురించీ, పేట్రియట్‌లో తన రు 30,000 పెట్టుబడిలో సహా, శ్రీ దాంగే ఒక ఉపన్యాసం ఇచ్చినాడు 'రింకు', 'పేట్రియట్' పత్రికలు ప్రారంభించడానికి పడపడానికి శ్రీ దాంగే, మరి కొందరితో కలిసి, బాబ్యుడని ఇప్పుడు శ్రీమతి అదుణా అసఫాలీ ద్వారా వెల్లడైంది. 'రింకు'లో పార్టీ సభ్యులకు యేమీ సంబంధం వుండకూడదని కేంద్ర కార్యవర్గ తీర్మానం ఒకటి నిషేధిస్తున్నది. అటువంటి దర్శకులు పార్టీని అప్రతిష్ఠకూ ఏవగింపుకూ గురిచేస్తాయని మీరూ ఒప్పుకుంటారు.

కాబట్టి ఒక అంగీకృత కమిటీలో దీన్ని విచారణచేయించడం తక్షణ అవసరం.

ఈ జాబు ముగించేముందు,"పార్టీ కేంద్రం నడపే తీరునూ, పార్టీ పత్రికలను నడిపే తీరునూ, సమీక్షించాలనీ, వాటిలో అవసరమైన మార్పులు చేయాలనీ" మేము 32 మంది ప్రకటనలో చేసిన సూచనగురించి ప్రస్తావించవలసివుంది. ఆప్రకటనలో మేము ఆ అంశాన్ని విస్తరించలేదు. కానీ యీ వాదించుటకు 7వపార్టీ మహాసభ జరిగే వరకూ పార్టీ మహాసభకు సన్నాహాలు చేయడం అత్యంత ముఖ్యమైన కర్తవ్యం గనుక, చైర్మన్ జనరల్ సెక్రటరీ పదవులతోసహా కారదర్శి వర్గాన్ని ఈ మధ్యకాలంలో రద్దుచేయాలని మేము సృష్టంచేయ దలచుకున్నాము. పార్టీకి రాజకీయంగానూ నిర్మాణ సంబంధంగానూ మార్గదర్శకత్వంయిచ్చే పనులన్నీ (ప్రస్తుత పరిస్థితులలో వీటిని తగ్గించవలసివుంది) కేంద్ర కార్యవర్గంచేత ఒక అంగీకృత యంత్రాంగం ద్వారా నిర్వహించబడాలి

మీరు మనస్ఫూర్తిగా, చిత్తశుద్ధిగా పార్టీ ఐక్యతను కోరుకుంటూంటే పై ప్రతిపాదనలను అంగీకరించడానికి వెనుకాడరని మాకు నమ్మకంవుంది. కాబట్టి, యీ ప్రతిపాదనలను అంగీకరించడానికి మీరు వ్యక్తిగత ప్రతిష్ఠలను అడ్డం రానివ్వవద్దనీ, తద్వారా అందరూ కలిసి పార్టీ మహాసభకు సన్నాహాలు చేసేటందుకు మీరుకలిగించాలనీ, మేము మనస్ఫూర్తిగా అర్థిస్తున్నాము.

(సం.) ఏ. సుందరయ్య; యు, బసవపున్నయ్య, ఇ. యమ్. యస్. నంబూద్రిపాద్; ఏ శే గోపాలన్; జ్యోతిబాసు హరికిషన్ కోనార్ ఏ. రామమూర్తి, హరికిషన్‌సింగ్; జగిర్‌సింగ్ లాయర్‌పురి

కార్యదర్శివర్గం వ్రాసిన లేఖ

న్యూఢిల్లీ, జూన్ 3

ప్రియమైన కామ్రేడ్,

పార్టీ ఐక్యతకొరకు మే 23 నాడు మేము మీకు పంపిన అభ్యర్థనను తిరస్కరిస్తూ, మే 31 నాడు మీరు వ్రాసిన లేఖ మాకు చేరి విధానమూ ఆందోళన కలించినాయి.

పండిత నెహ్రూ మరణానంతరం దేశంలో కలిగిన నూతన పరిస్థితి దృష్ట్యా మేము అభ్యర్థన చేసినాము. దీనికి యీనాడున్న తీవ్ర ప్రమాదాలనూ, యీ ప్రమాదాలను యెదుర్కోడానికి ప్రజాతంత్ర శక్తుల ఐక్య ఆదరణయొక్క అత్యవసరాన్నీ, మేము నొక్కిచెప్పినాము. ఈ దృష్టితో మేము ఐక్యతకొరకు అభ్యర్థన చేసినాము.

మామీద ప్రధాని మరణానంతరం మన ప్రజల నెదుర్కొంటున్న సమస్యల గురించి మీ ఎమర్జెన్సీలో ఒక్కమాట కూడా లేక పోవడం ఆశ్చర్యకరంగా వుంది. నూతన పరిస్థితిని చూడలేక పోవడంవల్లా, వాదోపవాదాలనూ పరస్పర నిందలనూ విస్తరించి పార్టీ ఐక్యతకొరకు అనుకూలవర్యలు తీసుకోవలసిన యీ నూతన పరిస్థితిదృష్ట్యా పాత దురభిప్రాయాలనూ వ్యక్తి ప్రయోజనాలనూ మీరు అణచుకోలేక పోవడంవల్లా, మీ వైఖరి ఉన్నదుమోతున్నదని స్పష్టపడుతున్నది.

మీ లేఖ జవహర్‌లాల్ నెహ్రూ మరణానికి ముందు రాసినట్లుగానే వుంది. జాతి జీవితంలోని యీ అద్వితీయ మలసమయంలోని బొత్తిగా ప్రస్తావించకపోవడమేగాక, యీ లేఖలోని మొత్తం దోరణికీ పార్టీ ఐక్యతాసాధనకూ యెక్కడా సంబంధమే లేదు. నేలకొండి పార్టీ సభ్యులలో, యితర సమస్యలమీద వాళ్ళ అభిప్రాయాలు యేలా వున్నా, ఐక్యతా వాంఛ బలంగా వుంది.

మీరు లేవనెత్తిన అంశాలను సవివరంగా పూర్వపక్షంచేయడం ప్రస్తుత హడావుడిలో సాధ్యంకాదు

(మిగతా 4 వ పేజీలో)

శాస్త్రి మంత్రి వర్గమూ - తెరవెనుక భాగవతం

కేంద్రంలో శ్రీ శాస్త్రి మంత్రివర్గం ఏర్పాటు కావడంతో కామరాజ్ పథకమే పోయినట్లు అయింది. ఇంక యిప్పుడు రాష్ట్రాల్లో ఆ పథకం అమలుజరపాలో లేదో నిర్ణయించుకోవలసి వుంది.

అయితే పథకం యొక్క ప్రయోజనం మాత్రం సిద్ధించింది. నెహ్రూ తదుపరి ఎవరు నాయకత్వం వహించాలన్న సమస్యను ఒక పద్ధతిలో పరిష్కరించే దృష్టితోనే ఈ పథకం రూపొందించబడిందనే మాటలన్నీ బూటకం మాత్రమేబూటకమనికూడాఅన్పుచుదుజూపింది

కామరాజ్ పథకాన్ని అనుసరించి మంత్రి పదవులు విడిచిపెట్టినవారినందరినీ - అంటే పాటిల్, మూర్తి, జగజీవన్‌రామ్ వగైరాలను నూతన మంత్రి వర్గంలోకి తీసుకొనదలచారు. అయితే కామరాజ్ పథకాన్ని అనుసరించి బయటకు వెళ్లిన శ్రీ శాస్త్రిని తువనేశ్వర్ కాంగ్రెస్ మహాసభ జరిగిన వెంటనే ప్రభుత్వంలోకి తీసుకోవడం జరిగింది.

వీరందరినీ మంత్రివర్గంలో చేరవలసిందిగా కొన్ని చరణులపై కామరాజ్, ఆయన ముఖ్య సలహాదార్లు ఆహ్వానించారు మంత్రివర్గం నిర్మాణంలో కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్, శాస్త్రి సంజీవరెడ్డి, అతుల్యఘోష్ వున్నారు.

ఈ గ్రూపులో యస్. కె పాటిల్‌కూడా వున్నారు. అయితే ఆయన ఈ గ్రూపులో పూర్తి సభ్యుడు కానట్లుంది.

కాంగ్రెసులో ప్రస్తుతం అధికారంలో వున్న వారికి ఈ గ్రూపు ప్రాతినిధ్యం వహించుతున్నది. నెహ్రూ మంత్రివర్గంలో వున్న ఛారందరినీ వీరు నూతన మంత్రివర్గంలోకి తీసుకొన్నారు. మీరు పెట్టిన చరణులను మూర్తిదేగాయి ఆ మోదించి వుంటే ఆయన నూతన మంత్రివర్గంలో మూడోవాడుగా వుండేవాడు. వారి చరణులకు ఆయన అంగీకరించక తాను మంత్రివర్గంలో రెండో స్థానమే వుండాలని పట్టుబట్టినందున ఇంక జగజీవన్‌రామ్‌కు ఆహ్వానమే వసింద దలచుకోలేదు.

ఇందుకు కొంతమంది కాంగ్రెసు వాదులు ముఖ్యంగా కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో కొంత గొడవగుడు ప్రారంభమైంది అయితే అదేమంత పెద్ద సమస్యగా తయారు కాక పోవచ్చు.

ఇందిరాగాంధీ వెంటనే మంత్రివర్గంలో చేరుతుందని ఎవరూ అనుకోలేదు. వచ్చే పత్రికలను తగ్గించే ఉద్దేశ్యంతో ఆమెను వెంటనే మంత్రివర్గంలో తీసుకొన్నారు.

రాజధానిలో గత వారంలో జరిగిన కార్యకలాపాలపట్టి, ఒక విషయాన్ని మాత్రం గట్టిగా చెప్పవచ్చు. అదేమంటే కాంగ్రెసులో కొత్తగా కామరాజ్ నాయకత్వాన అధికారంలోకి వచ్చిన గ్రూపును మొరార్జీదేసాయి ఏ పరిస్థితుల్లోనూ ప్రధాన మంత్రిని చేయకూడదనే అభిప్రాయం వున్నట్లు స్పష్టమవుతున్నది.

అందువల్లనే మొరార్జీకి మంత్రివర్గంలో ద్వితీయ స్థానం ఇవ్వడానికి వారు నిరాకరించారు

కొత్త నాయకత్వం శాస్త్రి మంత్రివర్గంలో ప్రధాన స్థానంలోనే గట్టి పునాదిని వేసుకొని వుంది కీలకమైన మంత్రిత్వ శాఖలు - విదేశాంగ వ్యవహారాలు, ఆర్థిక పరిక్రమణ, ఉక్కు, గమణం- అన్నీ వారి చేతులలోనే వున్నాయి.

మరొక ముఖ్యమైన మంత్రిత్వశాఖను (రక్షణశాఖ) ను నిర్వహించుతున్న శ్రీ చవన్ ఈ కొత్త నాయకత్వంతోనే వున్నారు. ఆయన (ముఖ్యంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చవన్ కృషివలన) ఇటువైపున మొగ్గడంవల్లనే మొరార్జీ నాయకత్వం ఎన్నికలో పరాజయం పొందాడు.

ఇందుకు శ్రీ చవన్‌కు ఫలితం ముట్టింది. రక్షణశాఖనుండి కొత్త రామస్వామయ్య దెబదను ఆయనక

ఆంధ్ర యూనివర్సిటీ బి. ఎ. బి. కామ్. ఎమ్. ఇ. ఫలితాలు

(పాత నిబంధనల ప్రకారం)

వాల్తేరు, జూన్ 12

1964 ఏప్రిల్‌లో జరిగిన ఆంధ్ర యూనివర్సిటీ బి.ఏ. పరీక్షలలో (ఓల్డ్ రెగ్యులేషన్స్) ఉత్తీర్ణులైనవారు.

పార్టు I ఇంగ్లీషు

లాంగ్వేజి అండ్ లిటరేచర్

ప్రథమశ్రేణి లేదు

ద్వితీయశ్రేణి లేదు

తృతీయశ్రేణి 4208 09 13 32 35 40 43 45 47 52 65 74 88 92 301 03 07 23 42 66 74 96 97 420 21 24 26 28 39 45 47 48 63 66 513 15 19 20 21 23 24 33 37 38 42 43 46 47 48 91 95 606 08 11 12 13 14 15 16 19 54 55 57 59 60 64 66 67 713 29 30 39 40 48 50 51 52 53 55 59 71 75 77 79 85 88 91 92 97 303 10 18 20 22 74 94 96 97 98 901 02 03 27 28 30 31 34 37 63 68 76 77 85 86 87 88 89 94 97 98

5047 48 69 70 73 74 106 08 09 10 11 12 13 15 27 32 33 34 35 36 37 39 40 42 71 82 95 207 11 17 18 21 25 46 47 51 59 63 67 68 70 71 72 85 86 94 319 22 27 28 29 30 36 45 51 53 54 55 89 90 91 406 11 28 29 34 37 39 40 41 42 46 47 48 54 56 59 63 66 68 86 87 508 09 14 17 18 21 46 47 48 50 నుండి 53 55 58 59 61 62 64 65 81 82 88 89 91 95 634 48 52 55 57 62 67 68 69 71 85 90 98 98 702 06 07 08 40 45 46 47 48 49 50 54 55 79 79-ఎ 80 82 84 85 86 87 88 89 90 91 92 93 94 95 97 98 99 800 01 03 05 10 11 13 72 74 76 77 83 88 89 91 92 95 96 98 900 01 02 09 11 14 18 19 27 28 28-ఎ 29 నుండి 38 42 43 46 53 55 57 60 నుండి 64 66 నుండి 69 71 74 81 85 86.

6031 నుండి 33 61 62 74 75 78 80 100 01 10 11 13

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థుల పరితాలు తర్వాత ప్రకటించబడును: 4213 - ఎ 15 39 72 360 85 -ఎ 460 517 80 - ఎ 82 617 61 70 760

5049 51 122 60 208 19 91 93 334 86 - ఎ 88 435 44 587 88 705 894 915 52

ఈ క్రింది నెంబర్లుగల అభ్యర్థుల పరితాలు నిలిపివేయ బడ్డాయి: 4207 4811 5063 5597 5807

పార్టు II-A సెకండులాంగ్వేజి:

ప్రథమశ్రేణి: 4422 523 50 5429 529.

ద్వితీయశ్రేణి. 4280 310 410 421 521 659 64 829 903

5113 44 211 47 70 318 422 32 40 747 88 876 914 20 97 6061 90 120

తృతీయశ్రేణి:

4205 16 30 31 34 35 36 59 60 65 75 81 88 91 నుండి 94 98 97 312 13 14 21 26 27 42 43 77 78 89 419 20 26 29 31 51 53 54 55 61 నుండి 66 70 80 నుండి 83 87 511 12 13 15 16 19 20 24 51 53 నుండి 56 62 78 80 94 606 08 నుండి 11 13 14 15 16 18 24 25 55 57 60 63 74 713 15 29 30 38 39 43 44 45 47 48 50 51 52 825 27 29 30 32 33 37 నుండి 42 44 94 నుండి 98 901 07 27 28 30 31 68 40 63 64 69 70 71 76 77 79 80 81 85 86 87 88 90.

5024 26 31 33 47 48 69 70 106 08 09 10 11 12 14 15 45 46 48 53 54 55 56 60 70 71 76 207 10-ఎ 32 35 38 41 45 46 48 55 56 58 59 60 63 64 67 68 69 72 85 86 87 89 90 92 94 318 27 నుండి 30 32 33 35 36 38 67 69 నుండి 72 75 నుండి 79 90 91 406 08 23 30 31 33 37 38 39 41 42 70 72 73 74 76 78 79 80 83 503 06 34 46 నుండి 49 51 55 నుండి 59 66 67 81 నుండి 85 85-ఎ 89 91 92 603 36 42 48 53 55 56 57 58 59 60 62 నుండి 74 712 14 21 24 25 45 46 48 49 50 54 56 58 59 79 79-ఎ 84 85 87 88 90 91 92 93 94 95 97 99 801 02 03 05 18 74 77 80 82 83 84 87 88 89 90 92 95 96 97 98 99 900 01 02 03 04 05 07 09 10 11 12 16 17 18 19 21 89 91 94 96 98 99 6000 10 11 13 14 17 28 30 31 36 38 62 63 64 65 73 74 75 76 77 78 79 80 81 82 85 86 87 88 117 21.

ఈ క్రింది నెంబర్ల పరితాలు తరువాత ప్రకటించబడును.

4213-A 215 39 72 360 81A 460 517 80A 617 61 749 823 35 38.

5049 51 56 99 175 210 91 93 334 74 88 435 526 87 88 637 713 17 19 26 893 94 915 6091.

ఈ క్రింది నెంబర్ల పరితములు నిలిపివేయబడినవి.

4207 5063 147 149 368 507 807

పార్టు III అప్షనల్ గ్రూపులు

గ్రూపు I లెక్కలు

ప్రథమశ్రేణి. లేదు.

ద్వితీయశ్రేణి 4384 5180 5541 5740

తృతీయశ్రేణి: 4561 95 4604 4853 5036 5265 5537 42 5741 43 6005

ఈ క్రింది నెంబరుగల అభ్యర్థి పరీక్ష పరితం నిలిపివేయ బడినది 4202.

గ్రూపు (II-ఎ)

ఫిజిక్సు (మెయిన్) కెమిస్ట్రీ (నబ్సిడియరీ) ఉత్తీర్ణులు లేరు.

గ్రూపు (III ఎ) ఫిలాసఫీ

ఉత్తీర్ణులు లేరు

గ్రూపు-(III-బి) ఫిలాసఫీ

ఉత్తీర్ణులు. లేరు.

గ్రూపు IV-హిస్టరీ ఎకనామిక్స్ హిస్టరీ (మెయిన్)

ప్రథమశ్రేణి లేదు

ద్వితీయశ్రేణి: 4212 4340 4473 4650 5287 5497 5568.

తృతీయశ్రేణి 4208 08 65 66 67 68 70 71 320 21 24 25 26 27 29 31 32 33 35 36 37 90 91 92 93 94 463 66 69 70 72 74

పార్టు మూడు

గ్రూపు IV హిస్టరీ - ఎకనమిక్సు, హిస్టరీ మెయిన్

4475 76 77 78 562 63 65 66 68 608 09 13 14 16 18 20 21 24 25 26 27 29 30 31 32 33 37 38 39 42 43 44 45 46 47 48 52 895 96 97 98 99 906 07 10 11 12 15 16 17 18 21 22 23 24 26 75 5047

5050 55 57 60 61 63 64 154 57 82 83 86 87 88-ఎ 89 91 92 94 240 42 43 56 57 68 69 70 71 73 74 75 76 77 79 80 81 82 83 890 91 92 94 97 98 99 400 01 02 03 04 88 89 90 92 93 94 96 546 50 51 53 56 నుండి 62 64 65 68 69 70 72 74 75 78 745 46 48 49 50 54 56 60 61 62 65 నుండి 69 71 72 74 75 76.

6011 12 17 18 20 నుండి 24 26

ఈ దిగువ పరీక్ష పరితాలు తర్వాత ప్రకటించబడును.

4465 4617 5049 5056 5193 5388 5491 5753

ఈ దిగువ పరీక్షపరితం ఆపుచేయబడెను. 4207

గ్రూప్ అయిదు

గ్రూపు V హిస్టరీ మరియు ఎకనమిక్స్ (మెయిన్ ఎకనమిక్సు)

ప్రథమశ్రేణి. లేదు

ద్వితీయశ్రేణి 4659 64 4711 5071 5315 5407 5528

తృతీయశ్రేణి: 4213 24 25 75 76 78 80 342 46 47 50 99 4401 02 04 07 08 09 85 88 90 92 94 97 98 500 04 05 73 74 75 654 55 60 67 72 73 74 75 77 79 80 82 87 88 89 90 91 94 95 99 700 02 04 05 06 07 08 09 4861 62 66 4927 30 37 38 48 51 52 53 54 56 57 58 60

4951 73 74 86 90 91 160 61 62 65 67 90 203 59 60 86 87 97 301 03 05 06 08 09 12 406 08 09 11 14 నుండి 21 500 01 81 82 85 97 604 08 10 11 12-A 15 16 18 19 20 24 32 781 82 84 85 92 95 98 800 03 13 21 23 26 27 29 30 32 35 36 37 38 40 41 42 43 47 50 51 52 54 55 60 62 64 66

6030 31 32 33 38 41 42 43 44 45 48 50 5153 55 56 57 59 60

ఈ దిగువ ఎథిక్స్ పరితాలు తర్వాత ప్రకటించబడును: 4272 4395 - ఎ 4498 4661 70 703 19 860 67 4961 5197 244 45 93 498 5537 88 883

ఈ దిగువ పరీక్ష పరితాలు ఆపుచేయబడినవి: 4835 5068 5625 807

గ్రూప్ V_1 లాంగ్వేజెస్, (ఇంగ్లీషుతో కలిపి)

ప్రథమశ్రేణి లేదు

ద్వితీయశ్రేణి: 4716 5207 5422 5633 39.

తృతీయశ్రేణి: 4227 29 31 36 353 56 410 11 15 507 08 09 79 712 13 15 18 20 22 23 25 29 30 872 89 966 67

5041 95 96 97 104 05 63 68-ఎ 204 08 46 62 5319 24 26 423 24 26 634 37 40 46 875 6063 65 66 70 71.

ఈ క్రింది నెంబర్ల పరితాలు తర్వాత ప్రకటిస్తాము.

4717 19 21 5099 5206 5503 6064.

VII గ్రూపులోని వారి పరితాలు తరువాత ప్రకటిస్తాము.

బి. ఏ. పరీక్షకు హాజరవుతున్న ఓ. టి. హోల్డర్లు బి. ఎస్ సి.లో ఉత్తీర్ణులయ్యారు.

పార్టు 1 ఇంగ్లీషు 4456 57 4847 5239 5391 5833 5433 5734.

గ్రూపు VI లో ఉత్తీర్ణులు:

అనుబంధ సబ్జెక్టులు: 4315 4456 4850 4851 5360 82 83 493 732.

ఈ క్రింది నెంబర్ల పరితాలు తరువాత ప్రకటిస్తాము

4262 5238-ఎ 5733 6003.

బీ. కాం. డిగ్రీ పరీక్ష

ఓల్డ్ రెగ్యులేషన్స్, మొదటిపార్టు

ఇంగ్లీషు

ప్రథమశ్రేణి: లేదు.

ద్వితీయశ్రేణి: లేదు.

తృతీయశ్రేణి 2112 21-ఎ 54 55 70 78 85 87 208 27 28 29 32 34 35 36 37 39

పార్టు II హిందీ

ప్రథమశ్రేణి: లేదు

ద్వితీయశ్రేణి: లేదు.

తృతీయశ్రేణి: 2107 08 12 13 14 21-ఎ 23 31-ఎ 32 32-ఎ 54 55 70 71 77 78 87 89 90 91 207 08 12 13 29 31 32 33 34 35 37 40 41 42

థర్డ్ పార్టు

ప్రథమశ్రేణి: లేదు.

ద్వితీయశ్రేణి: 2137 2208 2240.

తృతీయశ్రేణి 2110 31-ఎ 54 55 72 78 89 212 32 41.

థర్డ్ పార్టు 'ఏ' మాత్రము: 2111 18 24 32 32-ఎ 37 62 73 90 93 98 99 213 14 33 34 35 37 38 42 43 44.

థర్డ్ పార్టు 'బి' మాత్రము: 2104 43 57 86 74 75 76 83 203 15 19 26 43.

నెంబరు పరితం ఆపుచేయబడింది 2103.

ఎమ్. ఇ. పరీక్షా ఫలితాలు

ఆంధ్ర విశ్వవిద్యాలయం యం. ఇ. డిగ్రీ. 1964 ఫిబ్రవరిలో జరిగిన పరీక్షలలో ఉత్తీర్ణులైనవారు:

యం. ఇ. డిగ్రీ పరీక్ష. సివిల్ ఇంజనీరింగ్ శాఖ (A) ఎల్లిక్ హెల్త్.

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులైనవారు: 1 2 3 4 5

ఎన్విరోన్ మెంటల్ శానిటేషన్: 6 7

శానిటరీ మైక్రోబయాలజీ. 6 7

రిజైను, డ్రాయింగు తదితరాల్లో ఉత్తీర్ణులైనవారు 6 7.

(బి) స్ట్రక్చర్సు

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులైనవారు: 9 11 12 13

అడ్వాన్సుడ్ మాథమాటిక్స్ (I) 10 14

మెటీరియల్స్ సైన్సులజీ: 8 10

ఎలాస్టిసిటీ థీరీ 14

ఇండిటర్మినేట్ స్ట్రక్చరల్ ఎనలైసిస్: 8 10

రిజైన్ అండ్ డ్రాయింగ్. 8 10 14

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ శాఖ

(ఎ) ఎలెక్ట్రికల్ మెషీన్స్

మొత్తం పరీక్షలో కృతార్థులు: 15 18 18 19 20.

అడ్వాన్సుడ్ మాథమాటిక్స్ I 21 22

మెటీరియల్స్ సైన్సులజీ: (ఎలక్ట్రికల్) 17 మాత్రమే

ఎలక్ట్రో మాగ్నటిక్ ఫీల్డు థీరీ లేదు.

పవ్వు సైకానిజమ్సు 21 22.

(బి) ఎవర్ సిస్టం ఇంజనీరింగ్

మొత్తం పరీక్షలో కృతార్థులు: 23 24 25 26.

అడ్వాన్సుడ్ మాథమాటిక్స్ (I) 27 28.

పవ్వో మెకానిజమ్సు 27 28.

మెకానికల్ ఇంజనీరింగ్ మెషీన్ డిజైన్

మొత్తం పరీక్షలో కృతార్థులు 29 మాత్రమే

అడ్వాన్సుడ్ మాథమాటిక్స-I - 30 31 32

మెటీరియల్స్ సైన్సులజీ 31 32

ఎడ్వాన్సుడ్ స్ట్రెంగ్త్. ఆఫ్ మెటీరియల్స్ 30 మాత్రమే.

ఎలాస్టిసిటీ ప్లాస్టిసిటీ: 30 మాత్రమే

విశాఖజిల్లాలో అగ్ని ప్రమాదం

గిరిజనంలో 150 ఇండ్లు దగ్ధం

బాలిక మరణం

విశాఖపట్నం, జూన్ 12

విశాఖపట్నంజిల్లా చోడవరం తాలూకా శిరిజం గ్రామంలో గత సోమవారం అగ్ని ప్రమాదం సంభవించి దాదాపు 160 ఇండ్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో ఒ సంవత్సరాల బాలిక మరణించింది. ప్రభుత్వ ఆస్తులకు ఎట్టినష్టమూ సంభవించలేదని అగ్ని ప్రమాదం సంభవించిన ప్రాంతాన్ని జాయింట్ కలెక్టరు శ్రీహసనుద్దీన్ అహమ్మద్ సందర్శించి, నష్టపోయిన కుటుంబానికి ఒక్కింటికి నూరు రూపాయలు గ్రాంటు చేశారని జిల్లా పౌరసంబంధాలశాఖ అధికారి తెలుపుతున్నారు. (వి.ని.)

దొంగ బంగారు జప్తు

కలకత్తా, జూన్ 12

దాదాపు ఒక లక్షరూపాయలు ఖరీదుచేసే బంగారు కడ్డీలను, నగలను ఉత్తర కలకత్తాలోని కొన్ని షాపులలోనూ, కొన్ని ఇండ్లలోనూ కలకత్తా కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకొన్నారు.

ఈ సందర్భంలో ఒక అరడజనుమందిని పోలీసులు అరెస్టుచేసి విచారణ జరుపుతున్నారు.

ధరల పెరుగుదల అరికట్టే సమస్య

శ్రీ కృష్ణమీనన్ సూచన

బొంబాయి, జూన్ 13

ధరల పెరుగుదలను అరికట్టటానికి ఆహార ధాన్యాల వంపకంలో కీలకస్థానాలను ప్రభుత్వం కంట్రోలు చేయాలని శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిచ్చట చెప్పారు.

భారత దేశంవంటి పెద్ద దేశంలో ఆహార ధాన్యాల వ్యాపారం మొత్తం ప్రభుత్వం స్వాధీనం చేసుకోవటం వలన అయప్రదమౌతుందని తాను భావించటంలేదన్నారు. ఒక రకమైన కంట్రోలు ఉండాలనటంతో సందేహంలేదనీ, ఆహారధాన్యాల వ్యాపారంలో పెద్ద భాగం ప్రభుత్వం చేతుల్లో ఉండాలని చెప్పాడు.

ధరల పెరుగుదల సమస్యను ప్రత్యేకంగా పరిష్కరించ లేమనీ, ఆర్థిక వ్యవస్థలో ఇది ఒక భాగమనీ, దేశం మొత్తంమీద ఆర్థిక వ్యవస్థలో తీవ్రమైన మార్పులు తీసుకు రావాలనీ చెప్పారు.

దేశంలో తగినంతగా ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నాయనీ, అయితే తప్పుగా వంపకం జరుగుతోందన్నారు ఆహారధాన్యాల దిగుమతి, ముఖ్యంగా అమెరికానుండి పి ఎల్ 480 ఒడంబడిక క్రింద, మన దేశానికి నష్టం కలిగిస్తోందనీ, ఇతరులమీద ఆధారపడుతున్నప్పుడు స్వయం పోషకం కావాలనేకోర్కె అంతగా ఉండదనీ శ్రీ మీనన్ చెప్పాడు

జాయింటు పట్టాలు విడగొట్టడానికి మంత్రివర్గ నిర్ణయం

వచ్చే శాసనసభలో ప్రతిపాదించే నిమిత్తం చిత్తు బిల్లుకు తుది రూపం

హైదరాబాద్, జూన్ 13

ఆంధ్ర ప్రదేశ్ మంత్రివర్గం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతను నేడిక్కడ సమావేశమై జాయింటు పట్టాలు విడగొట్టి వేరువేరు పట్టాలు ఇవ్వడానికి నిర్ణయించింది.

ఈ సందర్భంలో ఒక చిత్తు బిల్లుకు మంత్రివర్గం తుదిరూపమిచ్చింది. దాన్ని వచ్చే శాసన సభా సమావేశంలో ప్రతిపాదిస్తారు.

భూములు అమ్మినవారు, కొన్నవారు, అమ్మినవాడు, కొన్నవారు ప్రత్యేక పట్టాల కోసం దరఖాస్తులు పెట్టుకుంటే, వెంటనే పట్టాలు విడగొట్టడానికి ఈ బిల్లులో అవకాశం కల్గించారు.

తిరుపతిలో యాత్రికుల సదుపాయాలకై గ్రాంటు

యాత్రికులకు వసతి సదుపాయాలు, నీటి వసతులు, రహదారులు, ఆరోగ్య సౌకర్యాలు కల్గించడానికి తిరుపతి తిరుదారూరు మున్సిపాలిటీలకు ఏటా రెండులక్షలు గ్రాంటు ఇవ్వడానికికూడా నేడు మంత్రివర్గం నిర్ణయించింది (వి. ని)

పౌరసత్వ సమస్యపై సింహళ మిశ్రమ మంత్రి వర్గంపట్ల ఆశాభావం

కొలంబో, జూన్ 12

సింహళంలో మిశ్రమ మంత్రివర్గం ఏర్పడ్డ పరితంగా, పౌరసత్వ సమస్య త్వరగా పరిష్కారం కాగలదనే ఆశాభావాన్ని, పౌరసత్వం లేని ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సంఘాలు నేడు వ్యక్తంచేశాయి

మిశ్రమ ప్రభుత్వ కార్యక్రమంలో పౌరసత్వ సమస్య వుండటం దీనికి ఉదాహరణగా పేర్కొంటున్నారు.

లంక ప్రీడంపార్టీనుండి పార్లమెంటు సభ్యుని రాజీనామా

లంకనసమ సమాజపార్టీకి ప్రభుత్వంలో స్థానం ఇవ్వనందుకు నిరసనగా లంక ప్రీడం పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ లీలానంద వీర్తిదిహెా తనపార్టీ సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు

1960 జూలైలో ఈయన ప్రతినిధుల సభకు ఇండిపెండెంటు అభ్యర్థిగా ఎన్నికయ్యారు. అతనవాడ శ్రీ లంక ప్రీడం పార్టీలో చేరారు. శ్రీ లంక ప్రీడం పార్టీ మార్క్సిస్టు వ్యతిరేక పార్టీ అని తాను ఆ పార్టీలో చేరానని, కాని ఆ పార్టీ ఆ స్వభావాన్ని కోల్పోయినందున తను రాజీనామా యిస్తున్నానని రాజీనామా లేఖలో పేర్కొన్నారు.

కేంద్రంలో 20 మంది ఉపమంత్రులు

న్యూఢిల్లీ, జూన్ 13

ప్రధాన మంత్రి సలహాపై రాష్ట్రపతి యీ క్రింది 20 మందిని డిప్యూటీమంత్రులుగా నియమించినట్లు రాష్ట్రపతి భవనం నుండి ఒక ప్రకటన వెలువడింది.

డాక్టర్ మన్‌మోహన్‌దాస్ (పునరావాస శాఖ). 2 షానవాజ్‌ఖాన్ (ఆహారం, వ్యవసాయం) 3 ఎస్. వి రామస్వామి (వాణిజ్యం) 4 అహ్మద్ మొహియుద్దీన్ (రవాణా). 5 వి ఎస్. మూర్తి (సహకారం, సామాజిక కాభివృద్ధి). 6 లలిత నారాయణమిశ్ర (హోం) 7, శ్రీమతి సౌందరన్ రామచంద్రన్ (విద్య). 8 డి ఆర్ భగన్ (ఆహారం, వ్యవసాయం) 9, సి ఆర్. పట్టాభి రామన్ (సమాచారం, ప్రసారం). 10, శ్రీమతి మరకతం చంద్రశేఖర్ (సాంఘిక భద్రత). 11, జగన్నాథ రావు (న్యాయశాఖ). 12. క్యా నా ర్ (రైల్వే). 13 డాక్టర్ డి.ఎస్. రాజు(రక్షణ). 14 దినేష్ సింగ్ (విదేశ వ్యవహారాలు). 15 బి జు దేంద్ర మిశ్రా (ఎరిశ్రమలు). 16. బి సి. భగవతి (కమ్యూనికేషన్సు) 17 శ్యాంధర్ మిశ్ర (ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి). 18 ప్రకాశ్ చంద్రసేఠి (ఉక్కు, గనులు) 19 ఆర్ కె హాలవ్యా (కార్మికులు, ఉద్యోగాలు). 20, భర్తదర్శన్ (విద్య.)

వీరు సోమవారం ఉదయం పదవీప్రమాణ స్వీకారం చేస్తారు.

కేంద్రమంత్రివర్గ శాఖలలో మార్పులు

రఘురామయ్యకు పరిశ్రమలలో సరఫరాశాఖ

న్యూఢిల్లీ, జూన్ 13

కేంద్ర మంత్రివర్గంలోని ఇద్దరి మంత్రులు, అయిదుగురి సహాయ మంత్రులశాఖలలోచేసిన మార్పులను రాష్ట్రపతి అంగీకరించారు.

శ్రీ అశోక్‌సేన్ (న్యాయశాఖ, పౌరాణిక భద్రత); శ్రీ సత్యనారాయణసిన్హా (కమ్యూనికేషన్లు, పార్లమెంటరీ వ్యవహారాలు).

సహాయమంత్రుల శాఖలలో మార్పులు: శ్రీ నిత్యానందకనుంగో (పౌర విమానయానం) శ్రీ కె రఘురామయ్య (పరిశ్రమలశాఖలో సరఫరాశాఖ) డాక్టర్ రాంసుభాసింగ్ (రైల్వే) శ్రీ ఆర్. ఎం. హజర్నవిస్ (విద్యాశాఖలో సాంస్కృతిక వ్యవహారాలు); శ్రీ పి ఎం. థామస్ (రక్షణ శాఖలో రక్షణ పరికరాల ఉత్పత్తి)

అధికధరలకు వ్యతిరేకంగా దేశ వ్యాపిత ఆందోళన

అతివాద పార్టీలు ఐక్యం కావాలని శ్రీ బెనర్జీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 13

అధిక ధరలకు వ్యతిరేకంగా దేశ వ్యాపిత ఆందోళనకు ఏలుపు యివ్వటానికి సంయుక్త సోషలిస్టు పార్టీ, తదితర అతివాద పార్టీలు ఏకం కావాలని పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ నేడు విజ్ఞప్తి చేశారు.

ధరల పెరుగుదల సమస్యను పరిష్కరించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని శ్రీ బెనర్జీ ఆ ప్రకటనలో తెలియజేశాడు.

సంయుక్త సోషలిస్టుపార్టీ ఏర్పాటుకు తన హర్షాన్ని వెలిబుచ్చి, అతివాద శక్తులు క్షీణించిపోతున్న సమయంలో యీ పార్టీ ఏర్పాటు శ్రామిక ప్రజలకు గొప్పఆశ కల్పిస్తోందన్నారు.

మండేలాపై శిక్ష రద్దు చేయాలి

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి డిమాండ్

న్యూఢిల్లీ, జూన్ 13

నెల్సన్ మండేలా, వాల్టర్ సిసులూ మొదలైన వారికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం విధించిన యావజ్జీవిత శిక్ష అనాగరిక మైనదని ఖండించి, దక్షిణాఫ్రికా స్వాతంత్ర్య యోధులను వెంటనే విడిచి పెట్టాలని భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి నేడు డిమాండ్ చేసింది

దక్షిణాఫ్రికా ప్రభుత్వం, తన అక్రమాహంకార విధానాన్ని విడిచిపెట్టేదట్లు బలాత్కారం వెంటనే తీవ్రచర్యలు తీసుకోవాలని జాతీయ సమితి నేడు చేసిన తీర్మానంలో కోరింది.

దక్షిణాఫ్రికాపై ఆర్థిక ఆంక్షలు విధించాలని బలాన చేసిన నిర్ణయాలను అమలుజరపటానికి బ్రిటన్, అమెరికా ప్రభుత్వాలు నిరాకరించిన విషయం ప్రస్తావించి దక్షిణాఫ్రికా ప్రజలకు వ్యతిరేకంగా భయోత్పాతంబోర్జస్యం కొనసాగిస్తున్నవెర్వోర్డ్ ప్రభుత్వంతో వ్యాపారం కొనసాగించటం సహకరించటం ద్వారా ఆ రెండు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలవల్ల భారతప్రజలు తీవ్ర అసహ్యత వెలిబుచ్చు తున్నారని భారత ప్రభుత్వం ఆ రెండు దేశాల ప్రభుత్వాలకు తెలియజేయాలని ఆ తీర్మానంలో కోరారు.

దక్షిణాఫ్రికా నాయకుల విడుదలకు ప్రపంచ వ్యాపితంగా జరుగుతున్న ఆందోళనలో పాల్గొనవలసిందిగా పార్టీ సభ్యులకు, పాలు భూతి వర్గాలకు విజ్ఞప్తి చేసింది.

కొయ్యల్ నదిలో పెరూర్‌వద్ద నెహ్రూ చితాభస్మాన్ని కరిపే విషయమై మద్రాసు ముఖ్యమంత్రిద్వ కృషివత్సం కోయంబత్తూరుజిల్లా కాంగ్రెస్ నాయకులతో నేడు చర్చలు జరిపారు.

మండేలాపై శిక్ష అమానుషం

వెంటనే రద్దుచేయాలని ప్రావ్దా డిమాండ్

లండన్, జూన్ 13

విధ్వంస చర్యలు జరిపారనీ, పాయింట్ తివుగుబాటుకు కుట్ర పన్నారనే నేరారోపణపై దక్షిణాఫ్రికాలో నెల్సన్ మండేలా మరి ఏడుగురికి విధించిన జీవితశిక్ష అమానుషమనీ, వెంటనే రద్దుచేయాలనీ సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావ్దా వ్రాసినట్లు మాస్కోనేడియో ప్రసారం చేసింది.

నెల్సన్ మండేలాను, అతని స్నేహితులను విడుదల చేయాలని కోరుతున్నవారితో సోవియట్ ప్రజలు గొంతు కలుపుతున్నారని ప్రావ్దా వ్రాసింది.

"హోరాటమీలు జాత్యహంకారానికి బలికాకూడదు" అని కూడా ఆ పత్రిక వ్రాసింది.

లోక్‌సభకు ఇందిరా గాంధి పోటీ

అల్లాహాబాద్ కాంగ్రెసు నాయకుని సూచన

అల్లాహాబాద్, జూన్ 13

మాజీ కేంద్రమంత్రిగా వియమించబడిన శ్రీమతి ఇందిరాగాంధీని ఫూల్‌పూర్ నియోజక వర్గంనుండి లోక్‌సభకు అభ్యర్థిగా నిలపాలని, అల్లాహాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ నిన్న యిక్కడ సమావేశమై, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నాడార్‌కు విజ్ఞప్తి చేస్తూ తీర్మానించింది.

పండిత జవహర్‌లాల్ నెహ్రూ లోక్‌సభకు ఎన్నికైనది యీ నియోజకవర్గంనుండే.

కాంగ్రెస్‌లో చేరిన ప్ర. సో. పార్టీ సభ్యుల యాక్టివ్ సభ్యత్వం

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ చర్చించే సూచన

న్యూఢిల్లీ, జూన్ 12

కాంగ్రెసులో కొత్తగా చేర్చుకోబడిన ప్రజా సోషలిస్టుపార్టీ సభ్యుల స్థితినిగురించి నిర్ణయించేందుకు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తనసలాహదారులో లేదా జూలై మొదటివారంలోనో సమావేశం కాబోతున్నది

ఈ సమావేశంలో లండగోండితనంపై సంతానం కమిటీ నివేదిక మద్య పాన నిషేధంపై టేక్‌చంద్ కమిటీ నివేదిక, దరలసమస్య ఇంకా తదితర సమస్యలు దర్శకు రావచ్చు

కొత్తగా చేరిన ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యులకు సరాసరి యాక్టివ్ సభ్యత్వం యివ్వడంలో అంతకష్టమేమీ లేదనుకొంటున్నారు. ఇంతకుముందు కాంగ్రెసుకో చేరిన పార్వర్డ్‌బ్లాక్, తదితర పార్టీల సభ్యుల విషయంలో యిలాంటి నిర్ణయాలను తీసుకొన్న ఉదాహరణలు ఉన్నాయి.

కొత్తగా చేరినవారిలో కొందరు ఎ.ఐ.సి.సి ఎన్నికలగను, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సభ్యులగను నామినేట్ చేయబడవచ్చు.

పార్టీ నిబంధనల ప్రకారం కొత్తసభ్యుడు యాక్టివ్ సభ్యుడయ్యే ముందు రెండు సంవత్సరాలపాటు ప్రాథమిక సభ్యుడుగా వుండాలి.

శ్రీ అశోకమెహతా నాయకత్వాన దాదాపు వందమంది ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యులు నిన్న కాంగ్రెసులో చేరారు త్వరలో మరికొందరు చేరగలరని భావించబడుతున్నారు.

పశ్చిమ జర్మనీ సైనిక బలగాన్ని తగ్గించాలి

కృశ్చేవ్, ఉల్‌బ్రిక్ట్‌ల సంయుక్త ప్రకటన

మాస్కో, జూన్ 13

పశ్చిమ జర్మనీ సైనిక బలగాన్ని, ఆయుధాలను తగ్గించాలని తూర్పుజర్మనీ సోవియట్ రష్యాలు నేడు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశాయి పశ్చిమ జర్మనీ సైన్యాన్ని అంతర్జాతీయ అణుయుద్ధ క్రింద ఉంచాలని కూడా ఈ ప్రకటనలో తెలియజేశారు.

తూర్పు జర్మనీ కమ్యూనిస్టు నాయకుడు ఉల్‌బ్రిక్ట్, సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌లుకలిసి జారీచేసిన ఈ ప్రకటనలో, యూరప్‌లో పశ్చిమ జర్మనీ అత్యంత ప్రమాద కరమైన దూకుడు పూరితమైన దేశంగా పేర్కొన్నారు.

ఉభయ జర్మనీలలోను అణ్వాయుధాలను నిషేధించాలనే తన ప్రతిపాదనను ప్రధాని కృశ్చేవ్ పూర్తిగా ఆమోదించారని ఉల్‌బ్రిక్ట్ తెలియ జేశారు.

ప్రపంచకార్మిక సభ

భారత ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, జూన్ 13

జెనీవాలో జూన్ 17వ తేదీనుండి ప్రారంభమయ్యే అంతర్జాతీయ కార్మిక మహాసభలో పాల్గొనే భారత ప్రతినిధివర్గాన్ని నేడు ప్రకటించారు

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య గారు, మరో యిద్దరు ప్రభుత్వ ప్రతినిధులు, ఇద్దరు ప్రత్యామ్నాయ ప్రతినిధులు, కార్మికుల తరపున, యజమానుల తరపున ముగ్గురు ప్రతినిధులు చొప్పున ఉంటారు.

శ్రీ ఆర్. ఎల్. మెహతా, శ్రీ సయ్యద్ అబ్దుల్ కాదిర్‌లు ప్రభుత్వ ప్రతినిధులు.

ప్రత్యామ్నాయ ప్రతినిధులు. శ్రీ ఎస్ దట్లియా జహాన్, శ్రీ ఎం రూబె.

ఈ ప్రతినిధివర్గానికి శ్రీ సంజీవయ్య నాయకత్వం వహిస్తారు

యజమానుల ప్రతినిధులు శ్రీ డి. వి కొఠారి, సలహాదార్లు. శ్రీ టి. ఎస్. స్వామినాథన్, శ్రీ ఎస్ కె అస్థాన.

కార్మికుల ప్రతినిధులు. శ్రీ అబిద్‌అలి (ఎం. పి.) సలహాదార్లు- శ్రీ ఎం. ఎస్. రామచంద్రన్, శ్రీ యు ఎస్, ప్రసాద్.

శాసన మండలికి శ్రీ రామకృష్ణయ్య అభ్యర్థిత్వం

ఉపాధ్యాయ నియోజక వర్గం నుండి

నెల్లూరు, జూన్ 13

శ్రీ సింగరాజు రామకృష్ణయ్య (ఎం ఎల్.సి.) తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ నియోజక వర్గంనుండి యింది పెండెంట్ అభ్యర్థిగా శాసన మండలికి యీ నెల 10 వ తేదీన తమ నామినేషన్ దాఖలు చేశారు.

శ్రీ రామకృష్ణయ్య ప్రస్తుతం శాసన మండలి సభ్యులు. ఆయన 1952 లో మద్రాసు శాసనమండలికి, 1958 లో ఆంధ్ర శాసన మండలికి ఎన్నికైనారు రెండవసారి 20 ఓట్ల అదనపు బలంతో దిగ్విజయం గాందారు.

అల్లాహాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ నిన్న యిక్కడ సమావేశమై, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నాడార్‌కు విజ్ఞప్తి చేస్తూ తీర్మానించింది.

డి. యమ్. కె. నాయకుడు అన్నాదురై విడుదల

మద్రాసు, జూన్ 13

హిందీ వ్యతిరేక ఉద్యమ సందర్భంలో అరెస్టుకాబడి, 6 మాసాలు కఠిన శిక్షపడి, మద్రాసు సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్న ద్రవిడ మున్నేత

St. Mary's Technical School
Machavarm, Masulipatam
(Recognised by the Govt. of A P)

ఈ టెక్నికల్ స్కూలునందు యీ క్రింది పుహరించిన టెక్నికల్ కోర్సులో శిక్షణ యివ్వబడును శిక్షణ జయప్రదముగా ముగిసిన మిదట సాంకేతిక విద్యాశాఖ వారి రెక్టరుగారిచే సర్టిఫికెట్లు ఒసంగబడును

1 కటింగు – టైలరింగు అండు ఎంబ్రాయిడరీ (స్త్రీలకు మాత్రమే) 12, 17 సంవత్సరముల వయస్సు మధ్యవారు దరఖాస్తు చెయ్య వచ్చును. రెండు సంవత్సరముల కోర్సు.

2 వడ్రంగం – (పురుషులకు మాత్రమే) శిక్షణకాలము 3 సంవత్సరములు. విద్యార్హతలు 8 వ తరగతి పాస్ కావలియును వయస్సు 13 నుండి 18 సంవత్సరములవరకు వుండవచ్చును 8 వ తరగతి తోపించిన విద్యార్థులును కూడ చేర్చుకొనబడి రాత్రిపూట స్కూలునందు శిక్షణయిచ్చి 8 వ తరగతిలో కృతార్థులగునట్లు చేయబడును.

3. ఒక సంవత్సరము టెక్నికల్ టీచర్సు సర్టిఫికెట్లు కోర్సు టి. టి. సి. 111 పారము గాని, 8 వ స్టాండర్డుగాని, పాసయిన రెండు సంవత్సరముల డిప్లొమా కోర్సుగాని, సర్టిఫికెట్లు కోర్సుగాని పాసు అయిన వారు మాత్రమే యిందు చేరుటకు అర్హులు.

(a) అప్లికేషనులు 20–6–64 వ తేదీ వరకు తీసుకొనబడును.

(b) ప్రాస్పెక్టసు కావలసినవారు రు1–00 పోస్టుమార్కరు ద్వారా కరస్పాండెంటుగార్కి పంపుకొనవలయును. ఇట్లు,
కరస్పాండెంటు.

ANDHRA UNIVERSITY
UNIVERSITY COLLEGES-
M. A Degree course in Applied Economics (2 years)

Applications are invited from candidates who have passed B A or B Com or B A (Hons) or M A or M Com or M B A, Degree Examination, B Sc, or M Sc, (Agriculture) or Bachelors Degree in Law of this University or of any other University recognised as equivalent thereto, preference being given to I and II class degree holders in Economics for M A Degree course in Applied Economics (2 years) to be started form 1st July 1964 in the Department of Co operation and Applied Economics in University Colleges Waltair

SUBJECTS

Part I (a) Economic Analysis (b) Money Banking and International Trade (c) Public Economics (d) Economic Development and Economic Planning

Part II (e) Agricultural Economics I (Organisation, Production and Prices) (f) Agricultural Economics II (Development and Planning) (g) Agricultural Statistics, (h) Theory and practice of Co-operation (i) Social change and Community Development

In addition the students shall be required to submit a project report and undergo viva voce.

Application forms can be had from the Principal Andhra University, Waltair on payment of Re 1/ by Postal Order accompanied by a self addressed and sufficiently stamped envelope of 9" X 4" size.

Last date for the receipt of the applications is 25th Jnne, 1964

G. Gopala Rao,
Principal,
University Colleges, Waltair.

వర్తమాన యుగంలో మానవ జాతిని కలవర పెడుతున్న సమస్యలను కూలంకషంగా అవగాహన చేసుకోవాలంటే

తప్పకచదవండి!

1. "అతివాద" కమ్యూనిజం: ఒక బాలారిష్టం — వి. ఐ. లెనిన్. 1-75
2. సామ్రాజ్యవాదం: పెట్టుబడిదారీ విధానపు అత్యున్నతదశ — వి. ఐ. లెనిన్. 1-75
3. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం 0-40
4. ఇరవయ్యవ శతాబ్దపు పెట్టుబడిదారీవిధానం — ఇ. వార్గా 3-00
5. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ సాధారణ పంథా — 'కమ్యూనిస్టు' పత్రిక 14 వ సంచిక సంపాదకీయం (1963) 0-37
6. అణ్వస్త్ర పరీక్షల నిషేధపుటొప్పందంపై సోవియట్ ప్రభుత్వ ప్రకటన — 1963, ఆగస్టు 3 0-05
7. అణ్వస్త్రాలవ్యాప్తిని అరికట్టడమే సోవియట్ శాంతివిధానపు మూలసూత్రం — చైనా ప్రభుత్వ ప్రకటనకు జవాబుగా సోవియట్ ప్రభుత్వ ప్రకటన (1963, ఆగస్టు 21) 0-20
8. సోవియట్ కమ్యూనిస్టుపార్టీబహిరంగలేఖ 0-20
9. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ సంఘీభావం కొరకు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పోరాటం — ఎం. ఎ. సుస్లోవ్ నివేదిక 0-25

ప్రతులకు:
విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-4.
విశాలాంధ్రబుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్.

రేడియో

మంగళవారం, జూన్ 16
ఈ 1886 జ్యేష్ఠ 26

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉదయం: 6-30 సుప్రభాతోదయం 6-40 అం. వా. 6-45 భద్రాద్రిరామ సుప్రభాతం, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె. వా: 7-15 ప్రసారవిశేషాలు, 7-20 కదంబం 7-30 హసీతో అహ్మద్‌ఖాన్ 8-00 అం. వా. 8-15 ప్రాంతీయ, 8-30 మహేంద్రవాడ బావన్నకాత్త, 9-00 సమాప్తి.

మధ్యాహ్నం 12-30 హై. రిలే, 1-00 వనితావాణి: 1-30 గానమధుర; 1-40 హం. వా: 1-50 తె వా. 2-00 సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా: 6-15 వస్తుతాంళం, 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-00 తె వా. 7-15 గ్రామస్థులకు: 7-30 పిల్లలసంగీతం 7-45 హై వలె, 8-00 సి సరోజ, సి. లలిత; 8-30 ఉరయకూలోవరి, 8-55 వస్తుతాంళం. 9-00 అం. వా. 9-15 ఆంగ్లమున 9-25 లలితసంగీతం 9-30 ఆంగ్లప్రసంగం 10-00 మహేంద్రవాడ బావన్నకాత్త, 10-35 సమాప్తి – జన గణ మన.

హైద్రాబాద్ – ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉదయం: 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ: 6-40 అం. వా: 6-45 వి. రిలే, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె వా: 7-15 సంకీర్తనం: 7-30 గీత్; 7-45 రాగ మంజరి, 8-00 అం. వా: 8-15 వి. వలె, 8-30 వి. వలె: 9-00 వాతావరణ సూచన, సమాప్తి.

మధ్యాహ్నం 12-30 కార్మికులకు: 1-00 వి. రిలే, 1-30 వార్తగోష్ఠి 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 హై వి వలె: 2-10 ఉ. వా. 2-20 హై వి. వలె, 2-30 సమాప్తి.

సాయంత్రం: స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా, 6-15 వస్తుతాంళం, 6-20 భజన్, 6-30 నగరవాణి, 7-00 తె. వా. 7-15కన్నడ శ్రోతలకు, 7-30 జానపదగేయాలు 7-45 రేడియో వార్తావాహిని; 8-00 మీరు కోరిన పాటలు; 8-30 యామిని వరలక్ష్మి, 8-55 వస్తుతాంళం, 9-00 అం. వా: 9-15 ఉ వా, 9-30 వి రిలే, 10-00 నిరాశ; 10-30 అం. వా: 10-35 వాతావరణ సూచన, సమాప్తి–జన గణ మన.

హైద్రాబాద్ – బి

తడప

252.1 మీ (1190 కిలోసైకిళ్లు)

విశాఖపట్నం

222 6 మీ (930 కిలోసైకిళ్లు)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39 42 మీ (3355 కిలోసైకిళ్లు)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై.ఎ.వలె: 7-45 సమాప్తి,
49.02 మీ (6120 కిలోసైకిళ్లు.)
8-00 హై ఎ. వలె, 9-00 సమాప్తి.
42 02 మీ (7140 కిలోసైకిళ్లు)
మధ్యాహ్నం: 12-30 హై ఎ. వలె: 2-00 యామిని వరలక్ష్మి; 2-30 సమాప్తి

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె: 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి. 7-00 తె. వా 7-15 గ్రామస్థులకు: 7-30 హై ఎ. వలె: 9-15 ఆంగ్లమున; 9-25 లలితసంగీతం. 9-30 హై ఎ. వలె: 10-00 వసోలన్, 10-30 హై ఎ. వలె: 10-35 వాతావరణ సూచన, సమాప్తి – జన గణ మన.

మద్రాస్ – బి

211 3 మీ (1420 కిలోసైకిళ్లు)
60.98 మీ (4920 కిలోసైకిళ్లు)

ఉదయం: 6-40 అం. వా: 6.45 మంగళ గానం: 7-00 తె. వా: 7-15 సంగీతమంజరి, 7-30 మ ఎ వలె 8-00 అం. వా, 8-15 సమాప్తి.

211.3 మీ 1420 కిలోసైకిళ్లు
41 90 మీ. 7160 కిలోసైకిళ్లు

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు, 12-30 సమాప్తి.

1-00 వి. రంగనాయకి, 1-30 అం. వా: 1.40 సత మంజరి; 1-50 తె. వా. 2-00 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసైకిళ్లు)
60 98 మీ (4920 కిలోసైకిళ్లు)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం, 6-00 అం. వా, 6-05 మ. ఏ. వలె; 6-20 వాతావరణసూచన, స్థానికప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం). 6-30 కార్యక్రమ వివరణ తమిళం: 6-35 ఎమ్. తె. బాలకృష్ణన్; 7-00 తె వా, 7-15 వీణ, గోటువాద్యం: 7-30 తమిళ నాటిక, 7-45 తిరుచ్చిరిలే, 8-55 వస్తుతాంళం; 9-00 అం. వా: 9-15 ఆంగ్లమున; 9-25 లలితసంగీతం, 9-30 హై ఎ. వలె: 10-00 వసోలన్, 10-30 హై ఎ. వలె: 10-35 వాతావరణ సూచన, సమాప్తి – జన గణ మన.

కృష్ణా-గోదావరి జలాల పంపిణీ
శ్రీ దాసప్ప ప్రకటన

బెంగుళూరు, జూన్ 11

కృష్ణా-గోదావరి నదీ జలాల పంపిణీ సమస్యపై అందుకు సంబంధించిన రాష్ట్రాలతో సంప్రతించి ఒక అంగీకారానికి రావడానికి తాను ప్రయత్నించుతానని నేటి రాత్రి ఇక్కడ కేంద్ర ఇరిగేషన్ విద్యుత్‌శాఖ మంత్రి శ్రీ హెచ్. సి దాసప్ప పత్రికలవారికి తెలియజేశారు.

కృష్ణా గోదావరి నదీజలాల వివాదాన్ని గురించి పత్రికా విలేఖరులు అడిగిన అనేక ప్రశ్నలకు శ్రీ దాసప్ప సమాధానమిస్తూ యిలా అన్నారు:

ఆచరణయోగ్యమైన, న్యాయమైన ఒక పరిష్కారానికి రాగలిగిన వివేకం, హేతుకత వివిధ రాష్ట్రాలకు గలదని నేను విశ్వసించుతున్నాను ఒక పరిష్కారానికి రాగలమనినాకు సంపూర్ణమైన విశ్వాసంవుంది."

జూన్ 20వ తేదీన ఢిల్లీలోకేంద్రప్రభుత్వం పిలుపుపైన జరుగబోయే ఆంధ్ర, మహారాష్ట్ర మైసూరు ముఖ్యమంత్రుల సమావేశం ఈ సమస్యను గురించే చర్చింప గలదని శ్రీదాసప్ప చెప్పారు.

ఈ సమస్యను మధ్యవర్తి తీర్పుకు పెట్టాలన్న మైసూరు డిమాండుసుగురించి ఒక విలేకరి శ్రీ దాసప్ప దృష్టికి తీసుకొనిరాగా, వ్యక్తిగతంగా తనకు మధ్యవర్తి తీర్పుతో ఈ సమస్య పరిష్కారం కావడం యిష్టంలేదన్నారు.

సమావేశమై చర్చించుకోవడంద్వారానే ఇది పరిష్కారం కావాలనేది తన అభిప్రాయమన్నారు. ఒక న్యాయమైన పరిష్కారానికి రావడానికి ప్రయత్నాలు జరుగుతున్నప్పుడు మధ్యవర్తి తీర్పుకు వెళ్ళవలసిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు.

"చైనాతో తగాదా పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత నివ్వాలి"

నూతన ప్రభుత్వ కర్తవ్యాలను గురించి ప్రధాని శాస్త్రికి ఆచార్య వినోబాభావే సలహా

నాగపూర్, జూన్ 13

ఆచార్య వినోబాభావే నూతన ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి తన శుభాకాంక్షలను తెలియజేస్తూ చైనాతో భారత దేశానికి గల తగాదాను పరిష్కారం చేయడానికి నూతన ప్రభుత్వం ధైర్యంతో చర్యలను తీసుకోవాలని సూచించారు.

ఆచార్యవినోబాభావేనూతనప్రధానమంత్రి కి వ్రాసిన లేఖను ఒక ప్రత్యేక దూత ద్వారా పంపించారు.

భారతదేశ ఉత్తర, వాయవ్య సరిహద్దులలో ఉద్రిక్తతను తగ్గించడానికి నూతన ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత నివ్వాలని శ్రీ శాస్త్రికి ఆచార్యవినోబా తన లేఖలో సలహా యిచ్చారు.

ఆ లేఖలో యింకా ఈ విధంగావున్నట్లు తెలుస్తోంది:

భారతదేశ విజయైన బలం దాని ప్రజల్లోనే వున్నదిగాని సైన్యం పెంపుదలలోవుండదు ఆ యుధాలపైనా, సైన్యాలపైనా ఇంత ఎక్కువగా ఖర్చుపెట్టగలిగే స్థితిలో మన దేశంలేదు నూతన ప్రభుత్వం అన్నింటి కంటేముందు దారిద్ర్యాన్ని, అజ్ఞానాన్ని తొలగించడానికి తన కృషినంతటినీ కేంద్రీకరించాలి అని శ్రీ వినోబా తన లేఖలో సూచించారు.

దేశమిలిటరీ బలాన్ని పెంపొందించడానికే ప్రభుత్వం విపరీతంగా యిప్పటి వలనే ఖర్చు పెట్టడం కొనసాగించితే దేశ ఆర్థికాభివృద్ధి పూర్తిగా కుంటువడి తీసుకుంటుంది అయన హెచ్చరిక చేశారు.

భారతదేశం సరియైన వైఖరిని తీసుకొంటే అదే చైనాపై పైచేయిగా పెద్ద హర్తిగా పనిచేసి తీసుకుంటుంది. ఆ విధంగా సరిహద్దు తగాదా పరిష్కారానికి, సంప్రతింపులకు చైనా తప్పనిసరిగా అంగీకరించుకుంటుంది ఆచార్య వినోబా అన్నారు.

ప్రవక్త అవశేష ఆందోళన కమిటీ
కార్యకలాపాలపై అబ్దుల్లా విమర్శ

శ్రీనగర్, జూన్ 13

ప్రవక్త పవిత్ర అవశేషం అదృశ్యమైన సందర్భంలో యేర్పడిన అఖిలపక్ష కమిటీ, తానే ఒకరాజకీయ పార్టీగా వ్యవహరించుతూ వుండటాన్ని విరసిస్తూ, షేక్ అబ్దుల్లా నిన్న యిక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగించారు

భారత పాకిస్తాన్‌మధ్య శాంతి సామరస్యాల అవసరమని చెబుతూ, తనకు ఉపయుక్తా అందుకు అనుగుణమైన మంచి వాతావరణమే కన్పించిందని ఆయన చెప్పారు.

సంయుక్త సోషలిస్టు పార్టీ రిపబ్లికన్ పార్టీ నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 12

సంయుక్త సోషలిస్టు పార్టీతో రిపబ్లికన్ పార్టీ సరీసరిచయ్యే సమస్య గురించి ఉభయ పార్టీల మధ్య చర్చలు జరిగాయి.

లోక్‌సభలో రిపబ్లికన్‌పార్టీ నాయకుడు శ్రీ మేరియా నిన్న సంయుక్త సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజనారాయణతోనూ, సహాయ కార్యదర్శి శ్రీ ప్రేమదాసన్‌తోనూ చర్చించారు.

రిపబ్లిక్ పార్టీ కార్యవర్గం జూన్ 20 వ తేదీన నాగపూర్‌లో జరుగుతుందనీ, అప్పుడు తాను ఈ విలీనీకరణ సమస్యపై ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాలనని శ్రీ మేరియా వారికి హామీ యిచ్చినట్లు తెలుస్తోంది.

హిందూస్తాన్ పోపధాల ఫ్యాక్టరీ సమ్మె
యూనియన్ నాయకుల సంప్రతింపులు

పూనా, జూన్ 14

రెండు రోజులు నుండి సమ్మె చేస్తున్న హిందూస్తాన్ సింప్రిడోషధాల ఫ్యాక్టరీ కార్మిక యూనియన్ అధ్యక్షులు శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్ నిన్న యిక్కడ మరోసారి కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌తో సంభాషించారు.

కాంట్రాక్టీకృతి, తమయితరకోర్కెలకోసం ఈ కంపెనీ కార్మికులు సమ్మె చేస్తున్నారు.

ఈ ఫ్యాక్టరీలోని మెకానిక్ కార్మికులు సమ్మె చేస్తున్నారనీ, ఇన్సులిన్, ట్రైప్టోమైసిన్ విభాగాలలోని పనివారుమాత్రం త్వరలోనే సమ్మెలో చేరగలరనీ యూనియన్ ప్రతినిధి ఒకరు పత్రికల వారితో చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ ఈ వివాదంలో జోక్యం కల్పించుకొనడానికి తమ సంసిద్ధతను ప్రకటించారనిగూడా ఆయన అన్నారు.

బల్గేరియా-భారత్ దేశాల మైత్రి పట్ల ఆశాభావం
శ్రీ శాస్త్రికి బల్గేరియా ప్రధాని సందేశం

న్యూఢిల్లీ, జూన్ 13

బల్గేరియా, భారతదేశాల మధ్య ప్రస్తుతం వున్న స్నేహసంబంధాలు ముందు ముందు మరింత దృఢపడి, అభివృద్ధిచెందగలవనే ఆశాభావాన్ని బల్గేరియా ప్రధానమంత్రి టోడోర్‌జివ్‌కోవ్, భారత ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రికి ఒక సందేశం పంపుతూ వ్యక్తం చేశారు.

ప్రధాన మంత్రిగా లాల్‌బహదూర్ శాస్త్రి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంలో ఆయన తన సందేశాన్ని ఒక టెలిగ్రాంద్వారాపంపారు.

శ్రీ శాస్త్రి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడుగా ఎన్నిక కావడం, ఆ తర్వాత ఆయన చేసిన ప్రకటనలను, శ్రీ శాస్త్రి జీవిత చరిత్రను పొందోంతోసహా బల్గేరియా పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి.

శ్రీ శాస్త్రి సప్రత కల్గిన వ్యక్తి అని బల్గేరియా పత్రిక వ్రాసింది

శ్రీ త్యాగి అస్సాం రాక
కాందిశీకుల సమస్యల పరిశీలనకోసం

గౌహతి, జూన్ 14

తూర్పు పాకిస్తాన్‌నుండి అస్సాంలోనికి వచ్చిన కాందిశీకులసమస్యలను చూచేటందుకై కేంద్ర పునరావాసశాఖ మంత్రి శ్రీ మహావీర్ త్యాగి నిన్న యిక్కడకు వచ్చారు.

అస్సాంరాష్ట్రంలోనికి 1 లక్ష 20 వేలకు పై కాందిశీకులు యిప్పటికే వచ్చి చేరినందున యీ సమస్యను పరిష్కరించడం తమ తలకు మించిన భారంగావుందని రాష్ట్ర ముఖ్యమంత్రి సమావారం అందజేసినందునే శ్రీ త్యాగి యిక్కడకు వచ్చినట్లు త్యాగి పత్రికల వారితో చెప్పారు.

ప్రతి రోజు కనీసం 400 మంది కాందిశీకులైనా సరిహద్దు దాటి అస్సాంలోనికి వస్తున్నారని, రాష్ట్రి పునరావాసశాఖ మంత్రి శ్రీ త్యాగికి తెలియజేశారు.

శ్రీ త్యాగి ముఖ్యమంత్రిని కలుసుకొనేటందుకు షిల్లాంగ్ బయలుదేరి వెళ్లారు.

ఐక్యతా ప్రతిపాదన
(2 వ పేజీ తరువాయి)

మీ ధోరణి ఎంత పూర్తిగా తప్పో, యెంత పూర్తిగాపొరపాటో మళ్ళీచెప్పడం అనవసరం. మీరు నిమగ్నమైనటువంటి దూషణల కిది తరుణం కాదు. పార్టీ ఐక్యతకు వట్టి మాటలు చాలవు నికరమైన చేతలు కావాలి

నూతన పరిస్థితిలోని తొందరను మీరు గుర్తిస్తారనీ మా వలనే మీరు కూడా పాత కక్షల వైఖరులను విస్మరించి విస్మరించడానికి సిద్ధంగా వుంటారనీ, కార్యదర్శి వర్గం మన స్ఫూర్తిగా ఆశించింది.

మే 29 నాడు మీకు లేఖ వ్రాసింది ఆ అవగాహనతోనే. మీమీద వున్న సస్పెన్షన్ తీర్మానాన్ని వెంటనే రద్దుచేయాలనే ప్రతిపాదనను మేము జాతీయసమితి ముందు పెట్టడానికి మీరు వీలు కలిపిస్తారని మేము మనస్ఫూర్తిగా ఆశించింది ఆ అవగాహనతోనే.

మీరు నూచిస్తున్నట్లు మేము పరతులు విధిస్తున్నామని వ్యాఖ్యానించడానికి మా లేఖలో యెక్కడా అవకాశంలేదు. మేము చెప్పిందల్లా యింతే సస్పెన్షన తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలనే ప్రతిపాదనను వచ్చే జాతీయసమితి సమావేశం ముందు పెట్టడానికి వీలుగా, మీరు పెట్టిన పోటీ కమిటీలను రద్దు చేయడమూ, అన్ని స్థాయిలలోనూ పార్టీ సంస్థల నిర్ణయాలకు కట్టుబడడానికి మీ సంసిద్ధతను ప్రకటించడమూ, అనే సుచితమైన చర్యలు మీరు తీసుకోవాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము

దీనినే మీరు 'గుర్రానికి ముందు బండిని పెట్టడం' అంటున్నారు. పార్టీ ఐక్యతను పునరుద్ధరించడానికి నిజంగా అత్యంత ప్రాథమిక చర్య మీరు పెట్టిన పోటీ కమిటీలను రద్దుచేయడం పోటీకమిటీలు అప్రేవుంచేయేమి ఐక్యత వుంటుంది? పార్టీ ఐక్యతను పునరుద్ధరించడం అనే గుర్రం" వెనుక పోటీ కమిటీల రద్దు అనే "బండి" అనే మీ అవగాహనను మేము అర్థం చేసుకోలేకున్నాము:

అన్ని స్థాయిలలోనూ పార్టీ కమిటీల నిర్ణయాలకు కట్టుబడడానికి మీ సంసిద్ధతను ప్రకటించాలని మేము అర్థరించినాము. అది కూడా పార్టీ ఐక్యత యేర్పడిన తర్వాత జరగవలసిందేనా? లేక పార్టీ వ్యవహారాలు సూత్రబద్ధమైన ప్రకారం, ఐక్యత కూ పార్టీ నడవడానికి అధి ముఖ్యమైన షరతు అవటానా?

మనం కోరేది రెండు పార్టీల ఐక్యసంఘటన కాదు. మనం కోరేది ఒకేపార్టీయొక్క ఐక్యత. కాబట్టి,యీనాడు పార్టీని యెదుర్కొంటున్న (మారిన దశలో యెన్నడూ లేనంత బయపుగావున్న) కర్తవ్య భారాన్ని నిర్వహించే పద్ధతిలో పార్టీ వ్యవహరించాలంటే, పార్టీ సంస్థల నిర్ణయాలకు సమ్యులందరూ కట్టుబడి వుండాలనేది ప్రాథమిక మౌలిక సూత్రం.

ఇది షరతులు విధించడం కాదు, మీకు మాఅభ్యర్థన యెంతోసద్భావంతో చిత్తశుద్ధితో చేయబడింది. పోటీ కమిటీల రద్దుకూ, పార్టీ నిర్ణయాలకు కట్టుబడడానికీ, మేము మిమ్మల్ని అర్థరించినప్పుడు, మేము "షరతులూ, 'నిబంధనలూ" ప్రతిపాదించలేదు పార్టీ ఐక్యతకు కావలసిన కనీస విషయాన్ని మాత్రమే నొక్కి చెప్పినాము.

మా అభ్యర్థనను మీరు తోసివుచ్చడమే కాదు-గతంలో మీరుపెట్టిన నియమాలకంటె యెక్కువైన డిమాండ్లు పెరుతున్నారు. మేము ప్రయత్నించినట్లు ఏరు పరస్పర అవగాహన వైపు పురోగమించబడుటలు, కొత్త సమస్యలు లేవత్తడం ద్వారా, ఐక్యతా కృషిని భగ్నం చేయడానికి నిశ్చయించినట్లు ప్రకటించినాడు.

పార్టీని చీల్చడానికీ, పార్టీ వ్యవహారాలను అటంకపరచడానికీ, మీలో కొందరు కాన్రేడ్లు యేవిధంగా కృషిచేసిందీ కేంద్ర కంట్రోల్ కమిషన్ నివేదికా, 'పోటీ కేంద్రంనుండి పోటీ పార్టీకి' అనే కార్యదర్శివర్గ నివేదికా పార్టీ సభ్యులకు యిప్పటికే తెలియజేసినాయి. పోటీ కమిటీలు పెట్టడం, పోటీ పత్రికలు ప్రారంభించడం, ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యసభ యెన్నికలకు పోటీ అభ్యర్థిని పెట్టడం – యివన్నీ పార్టీకి అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి వ్యతిరేకమైన సిద్ధాంత పైబరిగల పోటీపార్టీని స్థాపించే ఉద్దేశంతో కొంతమంది అనుసరిస్తున్న ఒక సమగ్రసంఘాలో భాగాలే.

1964 ఏప్రిల్‌లో జరిగిన గత జాతీయ సమితి సమావేశం తర్వాత విచ్ఛేదక దర్యాలు మరింత తీవ్రమైనాయి పలురాష్ట్రాలలో బాహాటంగా పోటీ కమిటీలు స్థాపించబడినాయి. పార్టీ అస్తిత్వానికి గుర్తుకోడానికి ప్రయత్నాలు జరిగినాయి, పార్టీ పిడునే దూరక్రమించు కోడానికి ప్రయత్నం జరిగింది.

1963 ఫిబ్రవరిలో జాతీయ సమితి సమావేశం తర్వాత పార్టీ విచ్ఛిత్తికి జరిగే దర్యాల గురించి, చైనా ఇండోనేసియా పార్టీల నాయకత్వం అటువంటి విచ్ఛిత్తికి యిచ్చే పిలుపు గురించి పార్టీ నాయకత్వం హెచ్చరికలు చేస్తున్నది.

మీరు సూచిస్తున్నట్లు విచ్ఛిత్తిని ప్రారంభించింది, క్రమశిక్షణా దర్యాలు కాదు, పోటీ కమిటీలు పెట్టడం, పోటీగా

బడ్జెట్ అంచనాలపై ట్రేడ్ యూనియన్ల అభిప్రాయాలు

కొలంబో, జూన్ 13

కొత్తగా ఆర్థిక కమంత్రివదని స్వీకరించిన డా పెరేరా సింహళ ప్రభుత్వ బడ్జెట్‌ను తయారు చేసేముందు ప్రభుత్వ శాఖలలోని వివిధ ట్రేడ్‌యూనియన్ కార్యకర్తలు బడ్జెట్ అంచనాలను గురించి తమ అభిప్రాయం తెలియజేయవలసిందిగా కోరారు.

ప్రభుత్వ వ్యయాన్ని సాధ్యమయినంత తగ్గించడానికి తగు సూచనలు చేయవలసిందిగా ఆయన కోరారు.

దేశ ఆర్థిక వ్యవస్థ నిర్వహణకు ప్రభుత్వం ఎంత బాధ్యత వహిస్తున్నదో తాము అంతే బాధ్యత వహిస్తున్నామని ఉద్యోగుల కార్మికులు వివరించాలని అన్నారు.

వ్యవహరించడం, నిందలు వ్యాప్తిచేయడం, పార్టీ విధానాలనూ, పార్టీ నిర్ణయాలనూ మీలో కొందరు కామ్రేడ్లు ఉల్లంఘించడం యివే ప్రస్తుత విచ్ఛిత్తికి కారణం దీనికి సంబంధించిన వాస్తవాలన్నీ – పార్టీ సభ్యులు కందరికీ ఇప్పటికే తెలుసు – మీ లేఖలో మీరు ఇంత నిస్సంకోచంగా చేసిన తప్పుడు ఆరోపణలను పూర్తిగా పూర్వపక్షం చేస్తాయి.

ప్రస్తుతం పార్టీ తన యావద్శక్తినీ సూక్ష్మరంగంలో దుయిరడం అవసరం ఇందుకు ఐక్యత అత్యవసరం అంతేకాదు, నాయకత్వ స్థానంలోవున్న పార్టీ కమిటీలు, తమ నిర్ణయాలు తప్పనిసరిగా అమలు జరుగుతాయనే విశ్వాసంతో విధానాలపైన, తదితర విషయాలపైన నిర్ణయాలు తీసుకోగలస్థితిలో వుండాలి

మీ లేఖలో ఒక ఆశ్చర్యకరమయిన ప్రతిపాదన చేస్తున్నారు. పార్టీ మహాసభ జరిగే వరకు "వైర్యన్, ప్రధాన కార్యదర్శి పదవులతోపాటు కార్యదర్శి వర్గాన్ని రద్దు చేయాలనీ "మా పార్టీని నడిపించడానికి సంబంధించిన రాజకీయ, నిర్మాణ కార్యక్రమాలకు, తరచుగా ఒడబడికద్వారా రూపొందిందని ఇదే యత్రాంగా ద్వారా కేంద్ర కార్యవర్గం నిర్వహించాలనీ మీరు కోరుతున్నారు.

అంటే, అన్ని పార్టీసంస్థలను, పదవులను సంపూర్తిగా రద్దుచేసి, కేంద్ర కార్యవర్గ స్థానంలో యంత్రాంగం ద్వారా యావత్తు పార్టీని జరగాలనేదే ఈ ప్రతిపాదన అర్థం.

ఒక ఒప్పందం ప్రకారం పార్టీనిచీయడం వాంఛనీయమే. అయితే, "ఒప్పందం"పేరుతో సంపూర్తమైన ప్రతిష్ఠంభన ఏర్పడే పరిస్థితులు సృష్టించడంవల్ల పార్టీ బలపడదు సరికదా, అది స్తంభించిపోయి క్రమక్రమంగా నశించిపోతుంది.

జాతీయ సమితిని పార్టీ మహాసభ ఎన్నుకొన్నది మీరు వాదిస్తున్నట్లు అది పార్టీలోని మెజారిటీనమ్యుల విశ్వాసం దూరగానడంలేదనీ అందువల్ల దాన్ని తోసిరాజనాలనీ చెప్పడం విపరీతంగా ఉంది.

జాతీయ సమితిలోని మెజారిటీ వర్గానికి జాతీయసమితికాన్నా, పార్టీ నమ్యులలో ఎక్కువ మెజారిటీ వుంది.

చిత్తశుద్ధితోచేసే అందనాలవల్ల అయినా యిక ఇది నిజమని తేలుతుంది. అన్నిపార్టీ సంస్థలను రద్దుచేసి, వాటిస్థానే ఉభయులకు అంగీకారయోగ్యమయిన యంత్రాంగాన్ని స్థాపించాలనే మీ ప్రతిపాదనకు మూలాధారమైన మీ వాదన సరికాదని చెప్పడానికే ఈ విషయం చెప్పుతున్నాము

పార్టీని స్తంభింపజేయడానికి విజయవాడ మహాసభ తనకు అప్పగించిన బాధ్యతలను జాతీయసమితి వదలుకోవడానికి మీరుచేసే ప్రతిపాదనను మేము అంగీకరించలేమని చెప్పడానికి వివరిస్తున్నాము.

పార్టీ ఏకవ మహాసభకు ఐక్యంగా సన్నాహాలు చేద్దామని మేము పదే పదే సూచించాం. ముసాయిదా కమిషన్ సమావేశాలకు హాజరు కావలసిందిగా మిమ్మల్ని ఇప్పుడుకూడా ఆహ్వానిందాము. కాని మీరు ఇందుకు నిరాకరించారు. పార్టీ మహాసభకు ఐక్య సన్నాహాలను గూర్చి మాట్లాడడం మాత్రమే సరిపోదనీ, అటువంటి ఐక్య కృషిని చిత్తశుద్ధితో మీరువాంఛిస్తున్నట్లు మీ చర్యల ద్వారా రుజువు చేయడం అవసరమనీ పునరుద్ఘాటిస్తున్నాము.

మా విజ్ఞప్తిపై మీరు ఇందులు జరంతో వ్యవహరిస్తారనే ఆశను, కేవలం మీ లేఖలోని ధోరణినిబట్టి, మా విజ్ఞప్తిని మీరు తిరస్కరించడాన్నిబట్టి మేము వదలుకోబోము.

మనపార్టీ ప్రస్తుత పరిస్థితిలో మన ప్రజలకు సేవచేయగలగాలని మీలో చిత్తశుద్ధితో వాంఛించే వారైనా సేరు మీ శత్రువులు తన బరుతున్న దేశ పరిస్థితుల మూలంగా మేము చెబుతున్నది నిజమనే నమ్మగలరని విశ్వసిస్తున్నాము.

అభినందనలు యస్. ఎ. డాంగే

(పై లేఖ కామ్రేడ్స్ పి. సుందరయ్య, యం. బసవపున్నయ్య, ఇ యం. యస్ నంబూద్రిపాడ్, ప్రమోదదాస్ గుప్త జ్యోతిబాసు, హరేకృష్ణ కోనార్, పి. రామమూర్తి శ్రీ హెచ్ యిన్. సూర్తిత్, శ్రీ జె. లయపురి గార్లకు పంపించారు)

గుజరాత్ యూనివర్శిటీ వ్యవహారాలు
దర్యాప్తుకు కమిషన్ నియమించే సూచన

రాజకోట జూన్ 13

గుజరాత్ యూనివర్శిటీ వ్యవహారాల్లోగల అవకతవకలను, అవినీతి కార్యకలాపాలను గురించి దర్యాప్తు జరిపేందుకు ఉన్నతాధికారి లుగల ఒక కమిషన్‌ను నెలకొల్పవచ్చునని నమ్మకంగా తెలుస్తోంది.

ఇలాంటి కమిషన్‌ను నెలకొల్పాలన్న ప్రతిపాదన ఉన్నత స్థాయిలో పరిశీలనలో వుంది

గుజరాత్ యూనివర్శిటీలో జరుగుతున్న అవకతవకలను గురించే ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ కస్తుర్భా